విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189


# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 192 | volume: 1, Issue: 192 | సోమవారం 09 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరికి తావులేదు: ప్రధాని నరేంద్ర మోదీ




**కౌలాలంపూర్:** ఉగ్రవాదం విషయంలో భారత్ ఎలాంటి రాజీ పడబోదని, ద్వంద్వ వైఖరికి తావులేదని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి స్పష్టంచేశారు. మలేషియా పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో భేటీ అయిన అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ భేటీలో రక్షణ, జాతీయ భద్రత, సెమీకండక్టర్లు, వాణిజ్యం సహా పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ప్రధాని మోదీ, భారత్‌కు మలేషియాతో ప్రత్యేకమైన అనుబంధం ఉందని తెలిపారు. ఇరు దేశాలు విభిన్న రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలపరచుకునేందుకు కట్టుబడి ఉన్నాయని చెప్పారు. ఉగ్రవాదంపై భారత్ వైఖరి స్పష్టమని ప్రధాని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎలాంటి ద్వంద్వ ధోరణి గానీ, రాజీ ధోరణి గానీ ఉండదని తేల్చిచెప్పారు. ప్రపంచ శాంతి, భద్రత కోసం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అన్ని దేశాలు ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. భారత్-మలేషియా దేశాలు సముద్ర సరిహద్దులు పంచుకుంటున్నాయని, ఇరుదేశాల ప్రజల మధ్య లోతైన ఆత్మీయ బంధం ఉందని ప్రధాని మోదీ తెలిపారు. ఇండో-పసిఫిక్ ప్రాంతం ప్రపంచ వృద్ధికి కీలక యంత్రంగా మారుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ఆరు కీలక ఒప్పందాలు కుదిరినట్లు వెల్లడించారు. ఇదే పర్యటనలో భాగంగా కౌలాలంపూర్ విమానాశ్రయంలో ప్రధాని నరేంద్ర మోదీకి ఘన స్వాగతం లభించింది. ఈ పర్యటన భారత్-మలేషియా సంబంధాలను కొత్త ఎత్తులకు తీసుకెళ్లే దిశగా కీలకంగా మారిందని దౌత్య వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## గొగోయ్‌పై పాక్ ఏజెంట్ సంబంధాల ఆరోపణలు



**గువాహటి:** లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్పై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ సంచలన ఆరోపణలు చేశారు. పాకిస్థాన్‌కు చెందిన ఓ ఏజెంట్‌తో గొగోయ్‌కు, ఆయన భార్యకు లోతైన సంబంధాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా విచారించబోమని, కేంద్ర దర్యాప్తునకు సిఫారసు చేస్తున్నామని స్పష్టం చేశారు. గువాహటిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ, గొగోయ్‌ను అరెస్టు చేయాలన్న ఉద్దేశం తమ ప్రభుత్వానికి లేదన్నారు. అలా చేస్తే అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాజకీయ దుందుడుకు చర్యలుగా ప్రచారం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. గొగోయ్ పదవిని గౌరవిస్తూ ఇప్పటివరకు రాష్ట్ర స్థాయిలో ఎలాంటి విచారణ చేపట్టలేదని తెలిపారు. గొగోయ్, ఆయన భార్య ఎలిజిబెత్‌కు పాక్ ఏజెంట్ అలీ తౌఖీర్ షేక్‌తో సన్నిహిత సంబంధాలున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్న సమయంలో ఆ వ్యక్తి పలు మార్లు భారత్‌కు వచ్చినట్లు చెప్పారు. అసోం ప్రభుత్వం దర్యాప్తు ప్రారంభించిన తర్వాత అతడు తన సామాజిక మాధ్యమ ఖాతాల్లోని పోస్టులను తొలగించినట్లు వెల్లడించారు. ఈ మొత్తం వ్యవహారం దేశ భద్రతకు సంబంధించినదని పేర్కొన్న హిమంత బిశ్వ శర్మ, గొగోయ్ ఎన్నికల అఫిడవిట్‌లో తన భార్యకు సంబంధించిన విదేశీ బ్యాంకు ఖాతా వివరాలను ప్రస్తావించలేదని ఆరోపించారు. ఈ అంశంపై కేంద్ర స్థాయి విచారణ జరగాల్సిందేనని డిమాండ్ చేయడంతో జాతీయ రాజకీయాల్లో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది.

## సూరజ్‌కుండ్ మేళాలో విషాదం..



**చండీగఢ్:** హర్యానా రాష్ట్రంలోని ఫరీదాబాద్‌లో జరుగుతున్న సూరజ్‌కుండ్ అంతర్జాతీయ క్రాఫ్ట్ ఫెస్టివల్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. మేళాలో ఏర్పాటు చేసిన సునామీ స్వింగ్ రైడ్ అకస్మాత్తుగా కూలిపోవడంతో ప్రాణనష్టం సంభవించింది. ఈ ఘటనలో రైడ్‌పై ఉన్నవారిని రక్షించేందుకు ప్రయత్నించిన పోలీస్ ఇన్‌స్పెక్టర్ జగదీష్ ప్రసాద్ మృతి చెందగా, మరో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. శనివారం సాయంత్రం సుమారు 6 గంటల 15 నిమిషాల సమయంలో 15 మంది సందర్శకులు సునామీ స్వింగ్ రైడ్ ఎక్కారు. అయితే క్షణాల్లోనే రెండో స్తంభం నుంచీ స్వింగ్ పూర్తిగా ఊడిపడి సహాయకులపై పడింది. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయాలు కావడంతో జగదీష్ ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే మేళా ప్రాంగణంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. భద్రతా చర్యలలో భాగంగా సందర్శకులను వెంటనే అక్కడి నుంచి ఖాళీ చేయించారు. పోలీసులు, అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన 13 మందిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఈ ఘటనపై హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సైనీ, రాష్ట్ర డీజీపీ అజయ్ సింఘాల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన పోలీస్ అధికారి కుటుంబానికి సంతాపం తెలియజేస్తూ, గాయపడిన వారిని ఆసుపత్రిలో పరామర్శించారు. స్వింగ్ రైడ్ భద్రతా ప్రమాణాలు, నిర్వహణలో జరిగిన లోపాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## చరిత్రలో బూతులు మాట్లాడే ఏకైక మంత్రిగా రేవంత్ రెడ్డి మిగిలిపోతాడు కేటీఆర్



**తాండూరు:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాండూరు పట్టణంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన, రేవంత్ రెడ్డి పాలనను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. చరిత్రలోనే ఇంత చెత్తగా వ్యవహరించిన ముఖ్యమంత్రి మరొకరు లేరని కేటీఆర్ ఆరోపించారు.ఏ ముఖ్యమంత్రి అయినా పర్యటనలకు వెళ్తే అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై మాట్లాడతారని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం బూతులు మాట్లాడటమే తన రాజకీయ ఆయుధంగా మార్చుకున్నారని కేటీఆర్ విమర్శించారు. గత రెండేళ్లుగా మాజీ సీఎం కేసీఆర్‌ను తిట్టడమే తప్ప, రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని దుయ్యబట్టారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ఈ తరహా భాష వాడటం దురదృష్టకరమని అన్నారు తాండూరులో నర్సింగ్ కాలేజీ అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆ కాలేజీని తీసుకెళ్లిన దొంగగా రేవంత్ రెడ్డి వ్యవహరించారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కేటీఆర్ కోరారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించకపోతే రాబోయే మూడేళ్ల పాటు ఆ పార్టీ నేతలు ప్రజలకు అందుబాటులో ఉండరని హెచ్చరించారు. ప్రజల శ్రేయస్సు కోసం బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

## నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం..




**హైదరాబాద్:** హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో శనివారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదంపై ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ శిఖా గోయెల్ కీలక విషయాలు వెల్లడించారు. ఈ ప్రమాదంలో ఓటుకు నోటు కేసుకు సంబంధించిన కీలక ఆధారాలు కాలిపోయాయంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆమె ఖండించారు. రెండు ముఖ్యమైన కేసులకు సంబంధించిన ఆధారాలు అగ్నిప్రమాదంలో దగ్ధమయ్యాయన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. ఆయా కేసులకు సంబంధించిన సాక్ష్యాలు, నమూనాలను గతంలోనే న్యాయస్థానాలకు అప్పగించినట్లు తెలిపారు. ముఖ్యంగా 2015లో నమోదైన ఏసీబీ కేసు విషయంలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అసత్యమని మండిపడ్డారు.శనివారం ఉదయం 10.08 గంటల సమయంలో నాంపల్లి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు శిఖా గోయెల్ తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని దాదాపు మధ్యాహ్నం 13.30 గంటల వరకు మంటలను ఆర్పినట్లు చెప్పారు. ప్రమాదం కారణంగా ల్యాబ్‌తో పాటు శిక్షణా హాల్, గ్రంథాలయం, మానవ వనరుల విభాగానికి చెందిన గదులు కూడా దెబ్బతిన్నట్లు వివరించారు.ఎఫ్ఎస్ఎల్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై కొందరు కావాలనే అసత్య ప్రచారం చేస్తున్నారని శిఖా గోయెల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు కీలక కేసుల్లోని ఆధారాలు కాలిపోయాయన్న వార్తలు పూర్తిగా తప్పుడు సమాచారమని స్పష్టం చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుకు సంబంధించిన ఆధారాలు కూడా ఇప్పటికే కోర్టుకు సమర్పించినట్లు తెలిపారు. 2024 వరకు సేకరించిన పదహారు ఆధారాల్లో ఏడు మినహా మిగతావన్నీ న్యాయస్థానాలకు అప్పగించామని పేర్కొన్నారు. ఫోరెన్సిక్ ల్యాబ్‌లో భద్రతా ప్రమాణాలు కఠినంగా పాటిస్తామని, అన్ని నమూనాలు, పరికరాలను అత్యంత సురక్షితంగా నిల్వ ఉంచుతామని తెలిపారు. ఏదైనా అనుకోని ఘటన జరిగితే, తమ బృందం అవసరమైన సమాచారాన్ని తిరిగి సేకరించి పునరుద్ధరించే సామర్థ్యం కలిగి ఉందని ఆమె వివరించారు.

## కూలిన ప్రైవేట్ శిక్షణ విమానం..



**బెంగళూరు:** కర్ణాటక రాష్ట్రంలోని విజయపుర జిల్లాలో ప్రైవేట్ శిక్షణ విమానం ప్రమాదానికి గురైంది. విమానం ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో అది కూలిపోయింది. ఈ ప్రమాదంలో విమానంలోని కెప్టెన్, ట్రైనీ పైలట్ గాయపడ్డారు. వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆదివారం రెడ్ బర్డ్ ఏవియేషన్‌కు చెందిన ప్రైవేట్ శిక్షణ విమానం కలబురగి నుంచి బెళగావికి వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆకాశంలో ఎగురుతున్న సమయంలో ఇంజిన్‌లో అకస్మాత్తుగా సమస్య ఏర్పడినట్లు ప్రాథమిక సమాచారం. ఇంజిన్‌లో లోపం తలెత్తిన వెంటనే పైలట్లు విమానాన్ని నియంత్రించేందుకు ప్రయత్నించినప్పటికీ, విజయపుర జిల్లా మంగళూరు గ్రామ పరిధిలోని పొలంలో విమానం కూలిపోయింది. ఈ ఘటనలో కెప్టెన్, ట్రైనీ పైలట్‌కు గాయాలు కాగా, స్థానికులు సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్‌లో వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన బాబలేశ్వర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకోగా, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదానికి గల కారణాలపై ఏవియేషన్ అధికారులు దర్యాప్తు చేపట్టారు. విమాన భద్రత, సాంకేతిక లోపాలపై సమగ్రంగా విచారణ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

## ఎల్లారెడ్డిపేట బండ లింగంపల్లి గర్జనపల్లి లో పోచమ్మ తల్లికి ఘనంగా చలి బోనాలు



**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 08 :**ఎల్లారెడ్డి పేట మండల, కేంద్రంతోపాటు బండి లింగంపల్లి, వీర్నపల్లి మండలం, గర్జనపల్లి గ్రామంలో, ప్రతి యేట మాదిరిగా ఈ యేడు కూడా గ్రామ దేవత పోచమ్మ తల్లికి ఘనంగా చలి బోనాలు తీయడం జరిగింది. ఆనవాయితీగా ఒక రోజు ముందస్తుగానే బోనాలు తీసి నైవేద్యం వండి తెల్లవారు జామునే మహిళలు అందరూ కూడా ఎంతో మహిమతో నూతన వస్త్రాలు ధరించి, పిల్లాపాపలతో ఊరేగింపుగా బోనాలతో పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమర్పించడం, కొబ్బరి కాయలు కొట్టడం జరిగింది. పోచమ్మతో పాటు కట్ట మైసమ్మకు కూడా కొబ్బరి కాయలు కొట్టడం జరిగింది. పిల్ల పాపలు బాగుండాలని, ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని, పాడి పంటలు సస్యశ్యామలం అవ్వాలని ఊరంతా చల్లగా ఉండాలని మొక్కలు చెల్లించుకోవడం జరిగింది.

## మచ్చ బొల్లారం శ్రీ సద్గురు సాయినాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు

**-సాయిబాబా ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా,ఫిబ్రవరి 8 మన వార్త :** అల్వాల్ పరిధిలోని 191 డివిజన్ మచ్చబొల్లారం శ్రీ సాయి బృందావన్ కాలనీలో ఉన్న శ్రీ సద్గురు సాయినాథ్ ఆలయం లో భక్తిశ్రద్ధల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త మాచిరాజు జోగిరాజు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. సాయిబాబాకు అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, మహా హారతి కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కాలనీవాసులతో పాటు చుట్టుపక్కల కాలనీల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయిబాబా ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ట్రస్ట్ కమిటీ సభ్యులు రఘుపతి రెడ్డి, నవీన్ రాఘవ శర్మ, రామ్మోహన్ శర్మ, రాజగోపాల్, అంజని, అరుణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే శ్రీ సాయి బృందావన్ కాలనీ సభ్యులు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త మాచిరాజు జోగిరాజు మాట్లాడుతూ,గత 18 సంవత్సరాలుగా శ్రీ సద్గురు సాయిబాబా ఆశీర్వాదాలతో ఈ ఆలయం దినదినాభివృద్ధి చెందుతోంది. మన కాలనీవాసులే కాకుండా చుట్టుపక్కల ఉన్న అనేక కాలనీల భక్తులు తమ కోరికలు నెరవేరాయని విశ్వాసంతో ఇక్కడికి వచ్చి పూజలు చేస్తున్నారు. మా వంశపారంపర్యంగా ఈ ఆలయ ధర్మకర్తగా బాధ్యతలు నిర్వహించడం నాకు ఎంతో గర్వంగా, సంతోషంగా ఉంది" అని అన్నారు. అలాగే శిరిడిలోని సాయిబాబా ఆలయం,దిల్ సుఖ్ నగర్ లోని సాయిబాబా ఆలయంలో ఉన్నట్టే ఒకేలా ఉన్న విగ్రహం ఈ ఆలయంలో ప్రతిష్టించబడినందున భక్తులు మరింత ఆకర్షితులై పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారని తెలిపారు. ట్రస్ట్ సభ్యుల సహకారం, కాలనీవాసుల ఐక్యత వల్లే ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించగలుగుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంతో పాటు సేవాభావాన్ని చాటేలా నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమం భక్తుల్లో ఆనందం, సంతృప్తిని నింపింది. కార్యక్రమం ప్రశాంతంగా, క్రమబద్ధంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు.



## అమృత చిల్డ్రన్ హాస్పిటల్ 7వ వార్షికోత్సవ వేడుకలు




**మన వార్తా ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి:08** రాజన్న సిరిసిల్ల జిల్లా; సిరిసిల్ల జిల్లాలోని అనంత నగర్ లో అమృత పిల్లల దావఖాన 7వ, వార్షికోత్సవ వేడుకలు నేడు ఘనంగా జరగనున్నాయి,అమృత హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ జి.సురేంద్రబాబు, చిత్తూరు జిల్లా, చౌడేపల్లి మండలం, కొత్తపల్లి మారుమూల గ్రామంలో, కడు నిరుపేద కుటుంబంలో జన్మించి,తన స్వగ్రామానికి సరైన విద్యుత్ లేకపోయినా కొవ్వొత్తుల వెలుగులలో విద్యనభ్యసించి,తన గ్రామానికి బస్సు సౌకర్యం లేకున్నా సుమారు ఐదు కిలోమీటర్లు తన పాఠశాలకు నడుచుకుంటూ వెళ్లి అనేక కష్టాలు అనుభవించి డాక్టర్ అవుదామని లక్ష్యంగా పెట్టుకొని అదే లక్ష్యం దిశగా తను చదువుకున్న సమయంలో పార్ట్ టైం జాబ్ చేసుకుంటూ ఉన్నతమైన విద్యను అభ్యసించారు,రాజన్న సిరిసిల్ల జిల్లాలో "అమృత" అనే పేరుతో హాస్పిటల్ ను స్థాపించి జిల్లాలోని పేద పిల్లలకు తన వంతుగా ఉచిత వైద్యాన్ని అందిస్తూ తన మానవత్వాన్ని చాటుకున్నారు, డాక్టర్ జి,సురేంద్రబాబు, తనను నమ్ముకున్న వ్యవస్థను కాపాడుకుంటూ,పిల్లలకు మెరుగైన వైద్యం అందిస్తూ ప్రస్తుతం సుమారు 500, మందికి ఉపాధిని కల్పించారు,ఇలాంటి వైద్యులు రాజన్న సిరిసిల్లలో సేవలు అందించడం మన అదృష్టంగా భావించాలి, ఇదేవిధంగా డాక్టర్ జి, సురేంద్రబాబు,మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని తన వైద్య సేవలు పిల్లల తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయని తెలిపారు.

## గెలుపు రేసులో దూసుకుపోతున్న 19 వ వార్డు అభ్యర్థి కొయ్యడా శ్రీనివాస్



**పరకాల, ఫిబ్రవరి 08( మన వార్త ప్రతినిధి):**మున్సిపల్ పరిధిలోని 19 వ వార్డులో కాంగ్రెసు పార్టీ అభ్యర్థి కొయ్యడా శ్రీనివాస్ గెలుపు రేసులో దూసుపోతున్నారు. వార్డు లో మద్దతు దారులతో ఇంటింటికీ విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రజా పాలన దిశగా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే అభివృద్ధి సంక్షేమానికి ఓటేసినట్టే అని తెలిపారు. ప్రజలు అవకాశం ఇస్తే వార్డును ఆదర్శవంతవార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రజలు ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో ముఖ్య అతిథిగా డి సి సి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, పరకాల మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ డా. పెరుమాండ్ల రామకృష్ణ వార్డులో ఇంటింటికి విస్తృత ప్రచారం చేశారు. వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ మాత నూతన ఆలయ నిర్మాణానికి భూమి పూజ



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 8** సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ గ్రామంలో గౌడ గీత పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్, ఉప సర్పంచ్ రాములు, గౌడ సంఘం అధ్యక్షులు రాజేశ్వర్ గౌడ్ ,లక్ష్మీ నర్సగౌడ్ ,మండల గౌడ యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు గంగసాయగౌడ్,జగదీష్ గౌడ్, సాగర్ గౌడ్,శ్రీధర్ గౌడ్, రత్నాకర్ గౌడ్, ప్రసాద్ గౌడ్ , లోలం నర్సయ్య,బుచ్చన్న మాజీ సర్పంచ్,ఉప సర్పంచ్ లు దాసు,జనార్ధన్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గాడ్కోల్ గ్రామంలో ఎమ్మెల్యే, భూపతి రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి వెలమ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రైనేజీల సిసి రోడ్ల నిర్మాణం



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 8**సిరికొండ మండలం గాడ్కోల్ గ్రామంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మరియు డిసిసి ప్రధాన కార్యదర్శి వెలుమ భాస్కర్ రెడ్డి సహకారంతో ఎస్సీ సబ్ ప్లాన్ లో సిసి డ్రైనేజీల నిర్మాణాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ఎస్సీ సబ్ ప్లాన్ లో 20.లక్షల విలువైన సిసి రోడ్డు మరియు డ్రైనేజీల నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంద్ర లతా, శంకర్ ఉప సర్పంచ్, రొక్కం సంపత్ రెడ్డి,వార్డ్ మెంబర్లు పాప గంగారెడ్డి,తలారి హేమంత్, గంగాధర్ భూక్యగంగాధర్, అఖిల్,వెల్మ బానూ చందధర్, కలిగోటనర్సారెడ్డి,జేసీ బాలయ్య,సామ రమేష్ రెడ్డి లింగంపల్లి పోచయ్య, తలారి విజయ్, మేకల సుమన్, గ్రామ పెద్ద మనుషులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## న్యూ బంజారా ఎన్‌క్లేవ్‌లో రోడ్డు కబ్జా టౌన్ ప్లానింగ్ చర్యలు ఎక్కడ?



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఫిబ్రవరి 8 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని 133 డివిజన్ న్యూ బంజారా ఎన్‌క్లేవ్ లో ప్రజల రాకపోకలకు వినియోగించాల్సిన 20 అడుగుల వెడల్పు రోడ్డును అక్రమంగా కబ్జా చేసి కాంపౌండ్ వాల్ నిర్మించడం కలకలం రేపుతోంది. ఈ అక్రమ నిర్మాణం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం పై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీ ఏర్పడిన నాటి నుంచి ఈ రోడ్డు ప్రజలందరికీ ఉపయోగంలో ఉండగా, ఇటీవల రోడ్డు భాగాన్ని కాలనీలో ఎక్స్ సర్వీస్ మెన్ తన యొక్క కార్ ని రోడ్డుపైనే పార్కింగ్ ఉన్న కాస్త రోడ్ ఆక్రమించి కాంపౌండ్ వాల్ నిర్మించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. లేఅవుట్‌లో స్పష్టంగా రోడ్డు చూపించినప్పటికీ, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు జరగడం పట్ల టౌన్ ప్లానింగ్ విభాగం ఎలా మౌనంగా ఉందని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. రోడ్డు వెడల్పు తగ్గిపోవడంతో ద్విచక్ర వాహనాలు, కార్లు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని, ముఖ్యంగా స్కూల్ పిల్లలు, వృద్ధులు, మహిళలు ప్రతిరోజూ ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణం చేయాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో నీరు నిలిచిపోతే కాలనీ మొత్తం ముంపులోకి వెళ్లే ప్రమాదం ఉందని కూడా హెచ్చరిస్తున్నారు. కాలనీవాసులు మాట్లాడుతూ,"ఇది అధికారికంగా 20 ఫీట్ల రోడ్డు. టౌన్ ప్లానింగ్ అధికారులు లేఅవుట్ ఫైల్స్ చూసినా అక్రమ కబ్జా స్పష్టంగా తెలుస్తుంది. అయినా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? అంబులెన్స్ లేదా ఫైర్ వాహనం వస్తే ఎవరు బాధ్యత తీసుకుంటారు?" అని ప్రశ్నిస్తున్నారు. ఈ అక్రమ కబ్జాపై పలుమార్లు జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులకు, డివిజన్ స్థాయి ప్రజాప్రతినిధులకు ఫిర్యాదులు చేసినా ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు లేకపోవడం వెనుక అధికారుల నిర్లక్ష్యమే కారణమని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాగే మౌనం కొనసాగితే ఇతర రోడ్లపై కూడా కబ్జాలు పెరిగే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే వెంటనే హైడ్రా అధికారులు రంగంలోకి దిగాలి, అక్రమంగా నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను తొలగించి రోడ్డు పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చినట్లయితే సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈ సమస్యపై తక్షణమే స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తామని కాలనీ ప్రజలు హెచ్చరిస్తున్నారు. న్యూ బంజారా ఎన్‌క్లేవ్‌లో కొనసాగుతున్న ఈ రోడ్డు కబ్జాపై జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్, హైడ్రా అధికారులు ఎప్పుడు స్పందిస్తారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.



## శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి సమేత నగరేశ్వరి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

**-పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఫిబ్రవరి 8 మన వార్త :**అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్ ఐస్ ఫ్యాక్టరీ రోడ్డు, వాసవి మాత టెంపుల్ రోడ్డులో వెలసిన శ్రీ శ్రీ శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి సమేత నగరేశ్వరి దేవస్థానంలో ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ ప్రత్యేక పూజలలో స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ పాల్గొని స్వామివారిని, వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి మరియు అమ్మవారికి శాస్త్రోక్తంగా అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్‌కు ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. దేవస్థానంలో భక్తుల సందడి నెలకొనగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. కార్యక్రమం అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ, వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని, ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అలాగే మచ్చ బొల్లారం డివిజన్ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పాండురంగ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు ఆనంద్ బాబు, జగ్గయ్య, వీరేశం, రమేష్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, చౌదరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. వారు కార్పొరేటర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేవస్థానం అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.




## పేదలకు సన్న బియ్యం ఇస్తున్న కాంగ్రెస్ ని గెలిపించండి

**-పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్న కాంగ్రెస్ ని గెలిపించండి...**

**-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిన కాంగ్రెస్ ని గెలిపించండి...**

**మధిర, ఫిబ్రవరి8(మనవార్త):** మధిర ప్రజలకు,అభివృద్ధి సంక్షేమం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలబడే అవకాశం వచ్చిందని, కాంగ్రెస్ కి ఓటు వేసి ప్రజలు అండగా నిలవాలని టిడిపి ఖమ్మం జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఇల్లందులపాడు 4వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సామినేని సుజాత గెలుపును కాంక్షిస్తూ కాంగ్రెస్,టిడిపి కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామనాథం మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల కాలంలోనే పేదలకు సన్న బియ్యం,ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,ఉచిత బస్సు,ఉచిత కరెంట్,డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు,పట్టణాల అభివృద్ధి,ప్రజలకు సంక్షేమం అందిస్తూ,ప్రజా సంక్షేమం కోరుకునే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలిచి మధిర మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్,టిడిపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని,త్వరలో పెన్షన్లు మంజూరు అవుతాయని తెలిపారు. అలాగే గడిచిన రెండేళ్లలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేశానని,ఆదర్శవంతమైన నియోజకవర్గంగా మధిరని నిలబెట్టేందుకు నిధులు మంజూరు చేయిస్తున్నారు అని తెలిపారు. ప్రత్యర్థి పార్టీల ప్రలోభాలకు లొంగకుండా,నిబద్ధత గల కాంగ్రెస్,టిడిపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడం ద్వారా అహంకారులకు తగినరీతిలో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చేకూరి శేఖర్ బాబు, టిడిపి నాయకులు మార్నీడు పుల్లారావు, టిడిపి నాయకులు వేమూరి సునీల్,ఎస్. నాగేశ్వరావు,దెందుకూరు మాజీ సొసైటీ కోట వెంకటకృష్ణ,కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు, అనిల్ నెహ్రూ, కరవేద సుధాకర్,డివిజన్ అధ్యక్షులు సామినేని రామనాథం,వార్డు ఇంచార్జ్ నెల్లూరి రవి,బోడెపుడి గోపీనాథ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు కోట దేవిడ్, గద్దల కృష్ణ,తాళ్లూరు రాధా కుమార్,తాళ్లూరి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## వెంకటాపురం డివిజన్ కానాజీగూడలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**–18 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు ప్రారంభం...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఫిబ్రవరి 8 మన వార్త :** అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ పరిధిలోని కానాజిగూడ శ్రీనివాస కాలనీలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు 18 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీలో ఎప్పటి నుంచో ఉన్న రోడ్డు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనున్నందుకు బస్తీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటం, రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఈ సీసీ రోడ్డు నిర్మాణం ఎంతో ఊరట కలిగించనుందని స్థానికులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో వెంకటాపురం డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు దశలవారీగా చేపడతామని, ప్రతి కాలనీలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో బస్తీ వాసులు వీరేష్, కన్నా, దేవయ్య గౌడ్, శంకర్, నరేష్, సుజాత, కలావతి, జమున, సురేష్, విజయశేఖర్, ప్రభాకర్ తదితరులు పాల్గొని కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి మరిన్ని పనులు మంజూరు చేయాలని వారు కోరారు. సీసీ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో శ్రీనివాస కాలనీలో అభివృద్ధి వాతావరణం నెలకొంది.



## రామాలయానికి పోటెత్తిన భక్త సంద్రం...

**– మాఘ భాను సప్తమి సందర్భంగా శ్రీస్వామి వారి నిత్య కళ్యాణాలు 115...**

**భద్రాచలం. ఫిబ్రవరి 08. (మన వార్త ప్రతినిధి).** మాఘ మాసంలోని భాను సప్తమి సందర్భంగా ఆదివారం భద్రాచల శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భక్తి వాతావరణం నెలకొంది. శ్రీరామచంద్ర స్వామి వారి 115 నిత్య కళ్యాణాలు వైభవంగా నిర్వహించారు. ఆలయం మొత్తం రామనామ స్మరణతో మారుమోగింది. ఉదయం నుంచే రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామి వారి దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో బారులు తీరి, పూజలు, అర్చనలు నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు, సువర్ణపుష్ప పూజా కార్యక్రమాలు ఘనంగా సాగాయి. భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారి దర్శనం మాఘ భాను సప్తమి రోజున పరమపవిత్రంగా భక్తిపారావస్యంలో తేలియాడారు.



## అవినీతి లేని పాలన బిజెపితోనే సాధ్యం...

**–రామాయంపేట మున్సిపాలిటీలో 12 వార్డులు బిజెపి కైవసం చేసుకోబోతుంది బిజెపి రాష్ట్ర నాయకురాలు మౌనిక సుంకర...**

**రామాయంపేట ఫిబ్రవరి 8 ( మన వార్త ప్రతినిధి)** అవినీతి లేని పాలన బిజెపితోనే సాధ్యమని మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి చైర్మన్ అయితేనే రామాయంపేట మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, 12 కు 12 వార్డులు బిజెపి కైవసం చేసుకోబోతుందని బిజెపి రాష్ట్ర నాయకురాలు ప్రముఖ న్యాయవాది మౌనిక సంకర తెలిపారు, రామయంపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఐదో వార్డు బిజెపి అభ్యర్థి పబ్బా చంద్రకళ సత్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని ఆమె నిర్వహించారు అనంతరం రామయంపేట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అవినీతి లేని పాలన, రామయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి అది బిజెపితోనే సాధ్యమని ఆమె తెలిపారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపడిన మోడీ పథకాలను క్షేత్రస్థాయిలో తెలియజేయాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారంతో రామయంపేట మున్సిపాలిటీ మరిన్ని నిధులు తీసుకువచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆమె అన్నారు, కమలం పువ్వు గుర్తుకు ఓటేసి రామాయంపేట మున్సిపాలిటీలో 12 మంది బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకురాలు మామ మౌనిక సంకర మున్సిపల్ ఎన్నికలు ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సునీత, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, బిజెపి ఐదో వర్డ్ కౌన్సిలర్ అభ్యర్థి చంద్రకళ సత్యనారాయణ గుప్తా, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వెలుముల సిద్ధి రాములు, విద్య గ్రామాల సర్పంచులు సర్పంచ్ యాదగిరి, నవీన్ గౌడ్, బాలరాజు, రమేష్, ప్రవీణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




## వనవాసీ విద్యార్థులకు విద్యాసామగ్రి పండ్లు పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం, చర్ల, ఫిబ్రవరి 8 (మన వార్త ప్రతినిధి).** వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయంలోని విద్యార్థులకు, రైస్పేట గ్రామానికి చెందిన పోలిన చిన్నారి కుమారుడు పోలిన రవీంద్ర – సాహిత్య కుమార్తె నివేదిక జన్మదిన సందర్భంగా ఒక సహాయకార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరికీ భోజనం వడ్డించడంతోపాటు, వాటర్ బాటిల్స్, పెన్నులు, పెన్సిల్స్, స్కెచ్ పెన్నులు మరియు పండ్లు అందజేయబడ్డాయి. ఈ సందర్భంగా వనవాసీ నిలయ కమిటీ సభ్యురాలు పోలిన రమాదేవి మాట్లాడుతూ, విద్యార్థుల చదువులకు అండగా నిలిచే దాతల సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. మారుమూల గ్రామాల నుండి ఇక్కడికి వచ్చి క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు సహాయపడుతున్న దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని, పట్టుదలతో చదివి, ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమె విజ్ఞప్తి చేసారు. చిన్న వయసు నుండే ప్రణాళికాబద్ధంగా చదివి సమాజానికి ప్రయోజనకరంగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, కమిటీ సభ్యులు లవన్ కుమార్ రెడ్డి, పాసికంటి శ్రీదేవి, వనవాసీ ప్రభారి గొంది శోభన్‌బాబు, నిలయ ప్రభారి గొంది ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఒడిస్సా కూలీలకు సహాయం...



**–హెల్పింగ్ హోమ్ ద్వారా దుస్తులు,స్టీల్ సామాన్లు పంపిణి...**

**మధిర, ఫిబ్రవరి8(మనవార్త ):** మధిర మండల పరిధి దెందుకూరు గ్రామంలోని శ్రీరామ్ నగర్ కానీ సమీపాన గుడారం వేసుకొని నివసిస్తూ సుబాబుల్ నరుకుతున్న ఒడిస్సా రాష్ట్ర గొత్తి కోయలు కూలీలకు ప్రముఖ సంఘ సేవకులు (మధిర ఆశ మిత్ర) లంకా కొండయ్య నిర్వహిస్తున్న హెల్పింగ్ హోమ్, మహాత్మా గాంధీ ఉచిత పాత బట్టల కేంద్రం ద్వారా వివిధ దాతలు అందించిన పాత బట్టలు, వంట పాత్రలు (స్టీలు గిన్నెలు) ఆదివారం తన వాలంటీర్ బృందంతో ఒడిస్సా కూలీలుకు అందించారు. ఈ బట్టలను మధిర ప్రాంత దాతలు ఆర్యవైశ్య మిత్రులు టైపు రమేష్,గరుడాద్రి బుక్ స్టాల్ యజమాని సత్యనారాయణ,తూములూరి సింధు,తదితర దాతలు అందించారు.

## రామాయంపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం...

**–ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించింది కాంగ్రెస్ పార్టీయే ...**

**–మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మహిపాల్ రెడ్డి..**

**రామాయంపేట ఫిబ్రవరి 8 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా రామాయంపేట పట్టణ ఆర్యవైశ్య భవనంలో ఆర్యవైష్య లతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి లావణ్య నాగరాజు, మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జులు దీపక్ జాన్, మైపాల్ రెడ్డి, నాగరాజు గుప్తా, మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి, లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించిందని 12 వార్డులకు గాను మూడు వార్డులను ఆర్యవైశ్యులకు కేటాయించడం గర్వకారణమని 12 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే విధంగా ఆర్యవైశ్యులు కృషి చేయాలని తెలిపారు, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ తోనే మున్సిపల్ పరిధిలోని సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని వారు తెలిపారు 10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చాలా నష్టపోయామని సిద్దిపేట గుంపు రామాయంపేట మున్సిపాలిటీకి పెద్ద దరిద్రమని బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని వారు కోరారు, కులాల మధ్య చిచ్చు పెడుతూ ఒక పార్టీ నమ్మిన వారిని మోసం చేసే విధంగా మరో పార్టీ ఉన్నాయని కుటుంబ సభ్యులకే న్యాయం చేయలేని అభ్యర్థులు రేపు ఓటర్లకు ఏం న్యాయం చేస్తారని వారన్నారు, కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్యులకు మెదక్ రామయంపేట మున్సిపాలిటీలో చైర్మన్ అభ్యర్థిగా, వైస్ చైర్మన్ పదవి మెదక్ మున్సిపాలిటీలో ఆర్యవైశ్యులకు కేటాయించిన ఘనత మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ దీ అని వారు తెలిపారు.



## ఉండమ్మా బొట్టు పెడతా ఆదరించి ఆశీర్వదించండి...

**–వార్డును అభివృద్ధి చేయడమే నా లక్ష్యం పదవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎనిశెట్టి శ్రీవాణి అశోక్ గుప్త....**

**–రామాయంపేట ఫిబ్రవరి 8 ( మన వార్త ప్రతినిధి )** రామాయంపేట మున్సిపల్ పట్టణంలో పదో వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీవాని అశోక్ గుప్త ప్రచారంలో దూసుకుపోతున్నారు, నేడు పదో వార్డులో ఆర్యవైశ్య సభ్యులందరూ ఆమెకు తోడుగా ఉంటూ మున్సిపల్ పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ముందుకు సాగారు శ్రీవాణి తనదైన శైలిలో ప్రచారం చేస్తూ మహిళలకు బొట్టు పెడుతూ ఓట్లను అభ్యర్థించారు, ఈ సందర్భంగా వార్డు ఇన్చార్జి సిద్ధిరాములు కౌన్సిలర్ అభ్యర్థి శ్రీవాణిఅశోక్ గుప్తా లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ సహకారంతో రామాయంపేట మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచడం జరుగుతుందని వారన్నారు, ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి సిద్ధిరాములు, నాగరాజు, లింగం, అశోక్ గుప్తా, తో పాటు ఆర్యవైశ్య సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీల నిధులపై కేంద్రం ఎన్నికల స్టంట్




**– కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై సీపీఎం విమర్శ...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల. ఫిబ్రవరి 08.( మన వార్త ప్రతినిధి).** గ్రామ పంచాయతీలకు నిధుల విడుదల విషయంలో కేంద్ర ఎన్‌డీఏ ప్రభుత్వం ఎన్నికల స్టంట్‌కు పాల్పడుతోందని సీపీఎం చర్ల మండల కార్యదర్శి మచ్చ రామారావు విమర్శించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం సుమారు రూ. 3,000 కోట్లు విడుదల చేయాల్సి ఉండగా, కేవలం రూ. 259.36 కోట్లను మాత్రమే విడుదల చేస్తున్నట్లు ప్రకటించడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇది మొత్తం కేటాయింపుల్లో కేవలం 8.66 శాతం మాత్రమేనని తెలిపారు. అంతేకాకుండా, ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న రూ. 2,740 కోట్ల గురించి కేంద్ర మంత్రి తన ప్రకటనలో కనీసం ప్రస్తావించకపోవడం శోచనీయమని అన్నారు. ఎన్నికలను నిధుల విడుదలకు ముడిపెట్టడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ నిబంధనలను పూర్తి చేసి నిధులు విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు. అయినప్పటికీ కేంద్రం మరోసారి అడ్డంకులు సృష్టించడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు గ్రామ పంచాయతీలకు ఎంత నిధులు ఇచ్చారో స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగం ప్రకారం గ్రామాభివృద్ధి కోసం రాష్ట్రాలకు నిధులు ఇవ్వాల్సిన బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వానిదేనని, దీనిని దయాదాక్షిణ్యాలాగా చూపడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఐదేళ్లలో గ్రామ పంచాయతీలకు రూ. 5 వేల కోట్లు ఇచ్చామని బీజేపీ ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటోందని, కానీ గ్రామాల్లో జనాభా పెరుగుదలతో పాటు రోడ్లు, డ్రైనేజీలు, వీధిదీపాలు, భవన నిర్మాణాలు, మరమ్మతులు వంటి అవసరాలు విపరీతంగా పెరిగాయని చెప్పారు. గ్రామీణ పేదల అవసరాలు పెరుగుతున్న తరుణంలో కేంద్రం ఏడాదికి కేవలం రూ. 1,000 కోట్లు మాత్రమే ఇవ్వడం గమనార్హమన్నారు. రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది పార్లమెంట్ సభ్యులు, అందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ ఇంత తక్కువ నిధులపై సంతోషం వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉందని ఆయన ఆక్షేపించారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో దీనిని ప్రచార అస్త్రంగా ఉపయోగించాలనే ఉద్దేశంతోనే కేంద్ర మంత్రి జీ. కిషన్ రెడ్డి రూ. 259.36 కోట్లకు ధన్యవాదాలు చెబుతూ ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. నిజానికి రాష్ట్ర ప్రభుత్వం మంత్రుల బృందంతో ఢిల్లీ వెళ్లి ప్రధాన మంత్రి, కేంద్ర పంచాయతీ శాఖ మంత్రులను కలసి చేసిన కృషి వల్లే ఈ కొద్దిపాటి నిధులు విడుదలయ్యాయని, వాటిని కేంద్ర మంత్రులు తమ ఘనతగా చెప్పుకోవడం బాధాకరమని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు అవసరమైన మేరకు నిధులు విడుదల చేయడం సహజ ధర్మమని, ఆ విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అలాగే కేంద్ర బడ్జెట్‌లో గ్రామ పంచాయతీలకు కేటాయిస్తున్న నిధులు, వాస్తవంగా విడుదల చేస్తున్న నిధుల మధ్య భారీ ఆర్థిక అంతరం ఉందని పేర్కొన్నారు. ప్రతి సారి రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీ వెళ్లినప్పుడు పెండింగ్ బకాయిలు ఇవ్వాలని కోరుతున్నా, ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా నెల రోజులు గడువు ఉన్న సమయంలోనే కేంద్రం ఈ నెల 6వ తేదీన తొలి విడతగా రూ. 259.36 కోట్లు విడుదల చేస్తున్నట్లు ప్రకటించడాన్ని ఎన్నికల ఎత్తుగడగా అభివర్ణించారు.

## గ్రామ సభలో బయటపడ్డ ఈజీఎస్ అవకతవకలు...



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 8 ( మన వార్త ప్రతినిధి)** చిన్నశంకరంపేట మండలంలోని ఎస్ కొండాపుర్ గ్రామంలో నిర్వహించిన సామాజిక తనిఖీలో పలు అవకతవకలు బయటపడ్డాయి. ఆదివారం గ్రామసభలో సామాజిక తనిఖీ బృందం సభ్యులు వివరాలు వెల్లడించారు. గ్రామంలో లేనివాళ్లు కూడ పనులు నిర్వహించినట్లు హాజరు వేసినట్లు గుర్తించారు. అలాగే ఆనారోగ్యంతో ఇంటికే పరిమితమైన వారి పేరున కూడ పనులు చేసినట్లు రికార్డు చేసి డబ్బులు డ్రా చేసినట్లు సామాజిక తనిఖీ డీఆర్పీ వెల్లడించారు. ఒక దశలో గ్రామస్తులు బహిబహికి సిద్ధపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వినోద, ఈజీఎస్ అధికారులు పాల్గొన్నారు.

## భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి సీతక్క...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త ఫిబ్రవరి 08** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఆదివారం రోజున నిర్వహించిన ఎన్నికల ప్రచారం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క , భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిలు విచ్చేసి ముందుగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పట్టణ పాత బస్టాండ్ ఏరియాలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి భువనగిరి మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా భువనగిరి పట్టణానికి విచ్చేసిన మంత్రి సీతక్కగు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ భువనగిరి మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ ప్రజా పాలనలో మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందని , భువనగిరికి అత్యధికంగా నిధులు కేటాయించి భువనగిరి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి , పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ , కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున హాజరై మంత్రి గారి ప్రోగ్రాం ని విజయవంతం చేసినందుకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు...



**-నెడోక ప్రకటనలో తెలిపిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు....**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 08** తేది 9.02.2026 న తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినందున కోడ్ అమలులో ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఉండదని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని జిల్లాలోని ప్రజలు గమనించి వివిధ సమస్యల పై అర్జీలు ఇచ్చేందుకు కలెక్టరేట్ కు రావొద్దని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.

## గెలుపు ఖాయం చైర్మన్ పక్క...



**రామయంపేట ఫిబ్రవరి 8 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మున్సిపల్ ఎన్నికలలో 12 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం ఖాయమని లావణ్య నాగరాజు చైర్మన్ కావడం పక్కా అని కాంగ్రెస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు, రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారం జోరుగా కొనసాగుతుంది ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు, గతంలో జరిగిన అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాకే జరిగిందని ప్రజల స్వచ్ఛందంగా కాంగ్రెస్కు ఓటేస్తామని తెలుపుతున్నట్లు వారు తెలిపారు, రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్తోనే సాధ్యమని వారన్నారు ఎన్నికల ప్రచారంలో చిన్న శంకరంపేట మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఒకటి ఐదు ఏడు పది వార్డులలో పాల్గొని ఇంటింట ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బ్రాహ్మణపేట మున్సిపాలిటీలో 12 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు గెలుపొందడం జరుగుతుందని ఒకటో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బెజవాడ లావణ్య నాగరాజు చైర్మన్ కావడం ఖాయమని వారు తెలిపారు ఎక్కడ పోయినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసేందుకు ప్రజలు ముందుకు వస్తున్నారని వారన్నారు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే రామాయంపేట మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందడం జరుగుతుందని ఉచిత కరెంటు ఉచిత బసౌకర్యం తోపాటు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రామాయంపేటలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మించడం జరుగుతుందని వారు సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి మైపాల్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ఐదవ వార్డ్ ఇంచార్జ్ రాజు రెడ్డి, విప్లవ్ కుమార్, శ్రీమాన్ రెడ్డి, ఎస్టీ సెల్ సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు అశోక్ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అమరసినారెడ్డి, మాజీ డైరెక్టర్ వై వెంకటేశం, చిన్న శంకరంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాన సత్యనారాయణ, దేమే యాదగిరి, ఎల్లం యాదవ్, సుధాకర్, రాజాసింగ్, తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి




**సిద్దిపేట జిల్లా,ఫిబ్రవరి 8, మన వార్త ప్రతినిధి** 2-వసాధారణమున్సిపల్ఎన్నికలు-2026ప్రక్రియలోభాగంగా ఆదివారందుబ్బాకమున్సిపల్ ఎన్నికలసంబంధించిలచ్చపేట లో గల తెలంగాణ మెడల్ స్కూల్ జూనియర్ కళాశాల లో పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం ఈ నెల 10 వ తేదీన పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ పోలింగ్ స్టేషన్ ల వారిగా సిబ్బందికి సజావుగా జరపాలని మధ్యాహ్నం భోజనం వసతి ఏ ఒక్కరికి చిన్న లోటు రాకుండా పగడ్బందిగా ఏర్పాట్లు చెయ్యాలని తెలిపారు. 11 వ తేదీన పోలింగ్ స్టేషన్ లలో అన్ని వసతులు కల్పించాలని పోలింగ్ రోజు ఉదయం టిఫిన్ మధ్యాహ్నంభోజనంసాయంత్రం స్నాక్స్ అందించాలని పోలింగ్ సమయం ముగిసిన తరవాత మెడల్ స్కూల్ లో రిసెప్షన్ ప్రక్రియ సైతం సజావుగా జరపాలని పోలింగ్ సిబ్బందికి రాత్రి బోజన ఏర్పాటు చెయ్యాలని రిసెప్షన్ పూర్తి కాగానే బ్యాలెట్ బ్యాక్ లను స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచాలని తెలిపారు. 13 వ తేదీన కౌంటింగ్ కావున 12 తేదీన కౌంటింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. 13 వ తేదీన కౌంటింగ్ సిబ్బందికి టిఫిన్, లంచ్, టీ, డ్రింకింగ్ వాటర్ అందించాలని పాస్ లు ఉన్నవాళ్ళను మాత్రమే లోపలికి అనుమతించాలని స్ట్రాంగ్ రూమ్ కౌంటింగ్ ప్రక్రియ జరిగేటప్పుడు వెబ్ కెమెరాలు ప్రతి ఒక్కటి రికార్డ్ కావాలని తెలిపారు. మొత్తం మున్సిపల్ ఎలక్షన్ ప్రక్రియ సజావుగా పూర్తి చేసే బాధ్యత మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ను ఆదేశించారు.

## బిఆర్ఎస్ పార్టీ గెలుపు 17వ వార్డు అభివృద్ధికి మలుపు...

**-నేను మీకు నాయకుడిని కాదు సేవకుడిని...**

**-17వ వార్డు కౌన్సిలర్ చెన్న మహేష్ గుప్తా....**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 08** బిఆర్ఎస్ పార్టీ గెలుపు వార్డు అభివృద్ధికి మలుపు అని 17వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి చిన్న మహేష్ గుప్తా అన్నారు. ఆదివారం రోజు భువనగిరి పురపాలక సంఘం పరిధిలోని స్థానిక 17వ వార్డులో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు తిరుగుతూ ఓటర్లను కలిసి కారు గుర్తు పై మీ ఆముల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటరు మహాశయులను అభ్యర్థించారు. అభివృద్దే ధ్యేయంగా ప్రజా సేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న తనను ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. నన్ను మరల కౌన్సిలర్ గా గెలిపిస్తే నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణాలు , గతంలో మిగిలిపోయిన సిసి రోడ్ల నిర్మాణం పనులు , నూతన వాటర్ పైప్ లైన్ లో ఏర్పాటు , నూతన అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు , ప్రధాన కూడళ్ల తోపాటు ప్రతి గల్లీలో వీధిలైట్ల ఏర్పాటు , అర్హులైన వారందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని ఓటర్ మహాశయులకు హామీ ఇచ్చారు. తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ , బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి , మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను 17వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి చెన్న మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న మహేష్ సతీమణి స్వాతి కుటుంబ సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## చేర్యాల మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి




**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 8, మన వార్త ప్రతినిధి** 2 వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు-2026 ప్రక్రియలో భాగంగా ఆదివారం చేర్యాల మున్సిపల్ సంబంధించి పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలజూనియర్ కళాశాల లో పోలింగ్ టీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.... స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం ఈ నెల 10 వ తేదీన పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ పోలింగ్ స్టేషన్ ల వారిగా సిబ్బందికి సజావుగా జరపాలని మధ్యాహ్నం భోజనం వసతి పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో జరిగిన పొరపాట్లుచేయకుండాపగడ్బందిగాఏర్పాట్లుచెయ్యాలని తెలిపారు. 11 వ తేదీన పోలింగ్ స్టేషన్ లలో అన్ని వసతులు కల్పించాలని పోలింగ్ రోజు సిబ్బందికి ఉదయంటిఫిన్,మధ్యాహ్నంభోజనం,సాయంత్రం స్నాక్స్ అందించాలని పోలింగ్ సమయం ముగిసిన తరవాత గురుకులంలో రిసెప్షన్ ప్రక్రియ సైతం సజావుగా జరపాలని పోలింగ్ సిబ్బందికి రాత్రి బోజన ఏర్పాటు చెయ్యాలని రిసెప్షన్ పూర్తి కాగానే బ్యాలెట్ బ్యాక్ లను స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచాలని తెలిపారు. 13 వ తేదీన కౌంటింగ్ కావున 12 తేదీన కౌంటింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి ఏజెంట్లకు పరిమితంగా పాస్ లు అందజేయాలని ఏజెంట్లకు కౌంటింగ్ సిబ్బందికి వేరు వేరుగా సెంటర్ లోకి వెళ్లేందుకు ఏర్పాట్లు చెయ్యాలనితెలిపారు. కౌంటింగ్ సిబ్బంది శిక్షణతరగతులలో మీకు అందజేయబడిన ఎన్నికల కరదీపిక ప్రకారమే అత్యంత పారదర్శకంగా విధులునిర్వహించాలనిసూచించారు. 13 వ తేదీన కౌంటింగ్ సిబ్బందికి టిఫిన్, లంచ్, టీ, డ్రింకింగ్ వాటర్ అందించాలని స్ట్రాంగ్ రూమ్ కౌంటింగ్ ప్రక్రియ జరిగేటప్పుడు వెబ్ కెమెరాలు ప్రతి ఒక్కటి రికార్డ్ కావాలని తెలిపారు. మున్సిపాలిటీలో ఎన్నికలు సజావుగా పూర్తి చేసే బాధ్యత మీదే అని మున్సిపల్ కమిషనర్ నాగేందర్ ను ఆదేశించారు.

## దుబ్బాక మండలం లచ్చపేట లో గల తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు



**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 8, మన వార్త ప్రతినిధి** దుబ్బాక మండలం లచ్చపేట లో గల తెలంగాణ మోడల్ స్కూల్-బాలికలవసతిగృహాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగాసందర్శించిమధ్యాహ్నభోజనప్రక్రియనుక్షేత్రస్థాయిలో పరిశీలించారు. భాగార అన్నం, చికెన్ కూర, మిల్మేకర్ కూరవండుతున్నట్లు వంట సిబ్బంది తెలపగా భాగార అన్నం పరిశీలిస్తూ ఇది బాగారా అన్నం లాగా ఉందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నం లో బాగరా సామాగ్రి ఎంత పరిమాణంలో ఇచ్చారని అరా తీశారు. బాగారా చేయడం లో పలు సూచనలు చేశారు. చేసే ప్రతి వంటకం నాణ్యతగా ఉండి రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. స్టోర్ రూమ్ కి వెళ్ళి సరుకులు పరిశీలిస్తూ నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రానే వాడాలని నాసిరకం సరుకులు వాడకూడదనిహెచ్చరించారు. స్టాక్ రిజిస్టర్ తనికి చేస్తూ విద్యార్థుల హాజరు ప్రకారం ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వంట సరుకులు, కూరగాయలు అందించాలని గార్డియన్ ను ఆదేశించారు. వంట సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించని యెడలమార్చాలనితెలిపారు. 86 మంది విద్యార్థులు లకు భోజనం, వసతి విషయంలో ఎలాంటి అసౌకర్యం కలిగిన సహించేది లేదని మీ యొక్క విధులుసక్రమంగానిర్వహించాలని హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు.

## కాంగ్రెస్ కూటమి గాలి వీస్తోంది



**మధిర, పీబ్రవరి 8(మన వార్త) :** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి గాలి వీస్తోందని,మధిర మున్సిపాలిటీ 22 వార్డుల వ్యాప్తంగా విశేష స్పందన లభిస్తోందని తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర ఉ పాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ, తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం బలపరిచిన కాంగ్రెస్ పార్టీ 13వ వార్డు అభ్యర్థి షేక్ రషిదున్ గెలుపుని కాంక్షిస్తూ కాంగ్రెస్,టిడిపి, ముస్లిం ఐక్య సంఘం శ్రేణులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగా హనుమంతరావులతో కలిసి పాల్గొన్న షేక్ హుస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తున్నారని మధిర మున్సిపాలిటీ అనూహ్యమైన అభివృద్ధి జరగనుందని,పరిశ్రమలు రానున్నాయని,ఉపాధి అవకాశాలు పెరిగి ప్రజల జీవనవిధానం మెరుగు పడుతుందన్నారు. ఇప్పటికే నిధులు వచ్చాయని,వాటితో మున్సిపాలిటీ వ్యాప్తంగా అభివృద్ధి కొనసాగుతోందన్నారు. ఈ ఎన్నికల్లో సీట్ల సర్దుపాటు విషయంలో మైనార్టీలకు సముచిత గౌరవం దక్కిందన్నారు. ఈ కాంగ్రెస్ కూటమి అందరి అని,కాంగ్రెస్ జెండాను గెలిపించుకోవడం ద్వారా అభివృద్ధి మరింత సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్,టీడీపీ,తెలంగాణ ముస్లిం ఐక్య సంఘాల ఐఖ్య సంఘటి వేదికగా కలిసి కష్టపడి పనిచేసి కాంగ్రెస్,కాంగ్రెస్ బలపరిచిన టిడిపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. 13 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి షేక్ రషిదున్ ఎన్నికల గుర్తు హస్తం గుర్తు అని హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## 18వ వార్డులో జోరుగా బిఆర్ఎస్ ప్రచారం....



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 08**భువనగిరి పురపాలక సంఘం ఎన్నికలలో 18వ వార్డు అభివృద్ధికై బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ఆదివారం రోజు భువనగిరి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పట్టణంలోని స్థానిక 18వ వార్డు నుండి పోటీ చేస్తున్న అందే శంకర్ ను గెలిపించాలని వార్డులో ప్రతి ఇంటింటికి తల్లి కూతుర్లు ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఏలుతున్న కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి మరిచి ఇప్పుడు ఎన్నికల్లో మాకు ఓట్లు వేసి గెలిపించాలని అనడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటిదాకా పరిపాలన చేసిన ఎందుకు పట్టణాలను అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు..? 74వ రాజ్యాంగ సవరణ పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించిన కొన్ని నియమ నిబంధనలను స్పష్టంగా పేర్కొందని అందులో పౌరులకు సంబంధించిన ఆరోగ్య సంరక్షణ , విద్యా పరిరక్షణ , రవాణా , మౌలిక వసతులు తీర్చవలసిన బాధ్యత కాంగ్రెస్ పార్టీది కాదా...కానీ అధికారంలో ఉన్న వీటిని గాలికి వదిలేశాయని 18వ వార్డులో ఎక్కువ శాతం నిరు పేదలు నివసిస్తున్నారని వారందరికీ ఇండ్లు , ఇండ్ల స్థలాలు , ఉపాధి , మురికి కాలువలు , సీసీ రోడ్లు లాంటి సమస్యలు ప్రధానంగా ఉన్నాయని , ఇరుకు రోడ్లతో ప్రమాదాలు కూడా జరుగు తున్నాయని అన్నారు. వార్డులో ఉన్న పలు సమస్యలు పరిష్కారం కావాలంటే నిరంతరం ప్రజలలో ఉండి ప్రజల పక్షాన పోరాడే అభ్యర్థి అందే శంకర్ ను ఈనెల 11 న జరగబోయే పురపాలక ఎన్నికలలో కారు గుర్తు పై మీ అమూల్యమైన ఓట్లు వేసి భారీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అందే నర్సింహ్మా , చాట్లా అజయ్ కుమార్ , మచ్చ దయాకర్ , నామాల వెంకటేష్ , కోలను శేఖర్ , సొప్పరి రవి , సురేష్ , భాస్కర్ , గోపి , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్ గ్రామంలోసిసి రోడ్డు పనులను ప్రారంభించిన

### సర్పంచ్ ముక్కిస కవిత రత్నాకర్ రెడ్డి



**బెజ్జంకి, ఫిబ్రవరి8(మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని బెజ్జంకి మండల లోని లక్ష్మీపూర్ గ్రామంలోమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా లక్ష్మీపూర్ గ్రామంలో 20 లక్షల నిధులతో నూతన సిసి రోడ్ పనులను సర్పంచ్ ముక్కిస కవిత ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ తిరుపతి రెడ్డి,ఎఎంసి వైస్ చైర్మన్ చిలివేరి శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ హరీష్ వార్డు సభ్యులు రత్నాకర్ రెడ్డి, బోనగిరి మహేష్,ముక్కిసా అనంతరెడ్డి,తుమ్మ సుధాకర్ రెడ్డి చిలువేరు శ్రీనివాస్ రెడ్డి ,రాజిరెడ్డి,తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 21వ వార్డులో మా కాంగ్రెస్ పార్టీ రాముడికి మా ఓటు అంటున్న ఇంద్రానగర్ కాలనీవాసులు



**కల్వకుర్తి. ఫిబ్రవరి 8. మన వార్తా ప్రతినిధి** 21వ వార్డు ప్రజలకు అన్నివేళలా రుణపడి ఉంటా కౌన్సిలర్ అభ్యర్థి మబ్బు రామరాజు కల్వకుర్తి పట్టణంలోని 21వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మబ్బు రామరాజు శివ మాలలో ఉండి 21వ వార్డులో ఇంటింటి ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఇంద్రానగర్ కాలనీ 21వవార్డుప్రజలతోమాట్లాడుతూప్రజలకు,అభివృద్ధి సంక్షేమం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలబడే అవకాశం వచ్చిందని, కాంగ్రెస్ కి ఓటు వేసి ప్రజలు అండగా నిలవాలనిఅన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల కాలంలోనే పేదలకు సన్న బియ్యం,ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,ఉచిత బస్సు,ఉచిత కరెంట్,డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు,పట్టణాల అభివృద్ధి,ప్రజలకు సంక్షేమం అందిస్తూ,ప్రజా సంక్షేమం కోరుకునే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలిచి కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 21 వ వార్డు కౌన్సిలర్ గా మీ ముందుకు వస్తున్నానని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని,త్వరలో కొత్తవారికి కూడా పెన్షన్లు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరుఅవుతాయనితెలిపారు.అలాగే గడిచిన రెండేళ్లలో మన ప్రాంత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండాకృషిచేశారని,ఆదర్శవంతమైన కల్వకుర్తి నియోజకవర్గంగా నిలబెట్టేందుకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నిధులు మంజూరు చేయిస్తున్నారని తెలిపారు.ప్రత్యర్థి పార్టీల ప్రలోభాలకులొంగకుండా,నిబద్ధత గల కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని భారీ మెజారిటీతో గెలిపించడం ద్వారా అహంకారులకు తగినరీతిలో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు 21వ వార్డు యువకులు. కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కౌంటింగ్ సందర్భంగా..

### మద్యం దుకాణాలుమూసివేయాలి

**–జిల్లా కలెక్టర్ కె. హైమావతి...**

**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 8, మన వార్త ప్రతినిధి**రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కౌంటింగ్ సందర్భంగా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు జిల్లాలో ఎన్నికలు జరగనున్న హుస్నాబాద్,



దుబ్బాక, చేర్యాల, గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల పరిధిలో 9 ఫిబ్రవరి సాయంత్రం 5:00 గంటల నుండి 11 ఫిబ్రవరి రోజు పోలింగ్ ప్రక్రియ మూగి సే వరకు ఓట్ల లెక్కింపు తేదీ 13 ఫిబ్రవరి రోజు ఉదయం 8:00 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయ్యేవరకు జిల్లాలో మున్సిపల్ఎన్నికలుజరగనున్న హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల పరిధిలో డ్రైడేగ ప్రకటించడం జరిగిందని, మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు ఆ సమయంలో ఆయా మున్సిపాలిటీల పరిధిలో గల మద్యం దుకాణాలు, ఏ 4 రిటైల్ షాప్స్, 2బి బార్స్, కల్లు దుఖానాలు అన్ని మూసి ఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఒక ప్రకటనలో ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించిన వాళ్ల పై తీవ్రమైన చర్యలుతీసుకోవడం జరుగుతుందని ఆ ప్రకటనలో తెలిపారు.

## కల్వకుర్తి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఇంటింటా ప్రచారం



కల్వకుర్తి పట్టణంలోని 8.19. కాలనీలలో అభ్యర్థుల గెలుపు కోసం ఈరోజు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఠాగూర్ బాలాజీ సింగ్. బృంగి ఆనంద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మట్ట వెంకటయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి రాబోయే కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి చేతి గుర్తుపై ఓటు వేసి 8వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిని అలాగే 19వ వార్డు మహమ్మద్ సోఫి ని అత్యధిక మెజార్టీతో ఘన విజయం అందించాలని ఓటర్లను అభ్యర్థించారు.ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకున్న వీరు త్రాగునీరు, డ్రైనేజీ, రహదారులు,పారిశుద్ధ్యం వంటి మౌలిక సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలోమున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 8వ వార్డ్19 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థులతో గడపగడప గడప గడప ఇంటింటి విస్తృత ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నేతలు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. కార్యకర్తలు యువతి యువకులు. కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఏళ్లు గడుస్తున్నా కనపడని అభివృద్ధి

**మధిర ఫిబ్రవరి8( మన వార్త):**మధిర మండల పరిధిలో ని మల్లారం మరియు చుట్టుప్రక్కల గ్రామలైన రొంపిమల్ల, జాలిముడి మరియు రామచంద్రపురం గ్రామాలలో ప్రజలు రెండు సంవత్సరాలనుండి నరకం చూస్తున్నారు.అధిక మట్టి లోడ్ తో టిప్పర్లు విజయవాడ ఎక్స్ప్రెస్ వే ప్రమాదకరంగా అధిక వేగం తో వెళు_న్న ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాథుడే లేడు. కాంట్రాక్టర్ ని సంప్రదించి గుంటలు లేకుండా కనీసం మట్టి వేయమన్నా మేము ఇప్పుడు రోడ్డు వేయం ఎక్స్ప్రెస్ వే కి తిరిగే లారీలు ఆగితేనే వేస్తాం అని సమాధానం చెబుతున్నారు. వారిని సంప్రదించగా వారు ఈరోడ్డు తో మాకు సంబంధం లేదు అని చెప్తున్నారు. అయ్యా అధికారులరా ఇప్పిటికైనా కళ్ళు తెరిచి నాలుగు గ్రామాలలో సామాన్య ప్రజలు కష్టాలు గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేని పక్షంలో నాలుగు గ్రామాల ప్రజలతో కలిసి చలో కలెక్టరేట్ పిలుపు ఇవ్వాల్సి వస్తుంది అని గ్రామాలలో ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## హుస్నాబాద్,గజ్వేల్ , మున్సిపాలిటీ ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించిన సిద్దిపేట పోలీస్ కమిషనర్



**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 8, మన వార్త ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర ద్వితీయ సాధారణ మున్సిపాలిటీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ గజ్వేల్ , హుస్నాబాద్ పట్టణాలలో విస్తృతంగా పర్యటించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగానిర్వహించేందుకు తీసుకుంటున్న భద్రతా చర్యలను స్వయంగా పరిశీలించారు.గజ్వేల్ , హుస్నాబాద్ పట్టణంలోని వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ఓటర్లకు కల్పించాల్సిన కనీస సౌకర్యాలు భద్రతాఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సిపి ప్రత్యేకంగా సందర్శించారు. ఈ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అదనపు బలగాలను మోహరించాలని మరియు సిసి కెమెరాల ద్వారా నిరంతరం నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. గజ్వేల్ లోని ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం గర్ల్స్ హబ్, హుస్నాబాద్ లోని సామగ్రి పంపిణీ కేంద్రం అయిన మోడల్ స్కూల్ నుసందర్శించి, బ్యాలెట్ బాక్సులభద్రతసిబ్బందికికేటాయించిన విధులను సమీక్షించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఉండాలని సూచించారు.ఎన్నికల కోడ్ అమలును పటిష్టంగా పర్యవేక్షించాలని, మద్యం, నగదు పంపిణీ వంటి అక్రమాలను అడ్డుకోవడానికి తనిఖీలు ముమ్మరం చేయాలని స్థానిక పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ పర్యటనలో గజ్వేల్ ఏసీపీ నర్సింలు , హుస్నాబాద్ ఏసిపి సదానందం ,ఇన్స్పెక్టర్ రవి కుమార్ , మురళి, శ్రీను , హుస్నాబాద్ ఎస్సై లక్ష్మ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచలంలో భాను సప్తమి పర్వదినం సందర్భంగా అంగరంగ వైభవంగా గోదావరి నదీ హారతి



**భద్రాచలం, ఫిబ్రవరి 08.( మన వార్త ప్రతినిధి).**భాను సప్తమి పర్వదినం రోజు సూర్య భగవానుడికి ప్రీతిపాత్రమైన దినమును పురస్కరించుకొని భక్తుల కోలహాలం, జై శ్రీరామ్ ధ్వానాలతో భద్రాచలం గోదావరి మాత నదీ హారతి పురోహితుల మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా జరిగింది.ఆదివారం నాడు శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదీ హారతి సందర్భంగా ఈవో దామోదర్ రావు మాట్లాడుతూ, ప్రతి మనిషి ఉదయం దైనందిన కార్యక్రమాలు ముగించుకొని వీలును బట్టి గంగా స్నానం ఆచరించి సూర్య భగవానునికి నమస్కరించి, అనంతరం ఇంట్లో పూజా కార్యక్రమాలు చేసుకుంటారని తెలిపారు. ఈ రోజు నదీ హారతికి ఒక విశిష్టత ఉందని, భాను సప్తమి పర్వదినం సూర్య భగవానుడికి అతి ప్రీతిపాత్రమైన రోజున శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ప్రదేశంలోని గోదావరి తీరంలో సాయంత్రం ఐదు గంటలకు భద్రాచలంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ చిన్నారులతో ప్రత్యేక భజన కార్యక్రమం మరియు భక్తి గీతాలతో భక్తుల జై శ్రీరామ స్మరణతో గోదావరి నదికి భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామ వజ్జల రవికుమార్ ఆధ్వర్యంలో గోదావరి హారతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. భక్తులు నదీ హారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని ఆయన పేర్కొన్నారు.పురోహితులు గోదావరి హారతి విశేషాలను ముందుగా వినిపించి, గణపతి పూజ, జైశ్రీరామ్ అలంకారంలో 108 ప్రమిదలతో దీపోత్సవం భక్తులనే స్పృశింప చేసి పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేశారు. పురోహితులు శ్రీరామ అష్టోత్తరం పఠిస్తుండగా “ఓం శ్రీ రామాయన మహా“ అంటూ 108 సార్లు భక్తులచే శ్రీరామ నామ భజన చేయించారు. అనంతరం ముందుగా సీతారామచంద్రస్వామి వారికి 12 సార్లు హారతి ఇచ్చిన తరువాత గోదావరి నదికి 21 సార్లు హారతి ఇవ్వడం జరిగింది. లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహత్కార్యంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందుతున్నారు.అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి, ప్రసాదం భక్తులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, జిపిఈఓ శ్రీనివాసరావు, పురోహితులు సురేష్ వర్మ, పవన్ కుమార్ వర్మ, అశోక్ కుమార్, కృష్ణమాచార్య, కారంబరీ కృష్ణ శర్మ, రామాచార్యులు, తేజ, సామెతి శేషాచార్యులు, స్వచ్ఛంద సంస్థలు, భద్రాద్రి కా మహారాజు ప్రతినిధులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ రంగంలో జమ్మికుంట వాసికి అరుదైన గౌరవం..




**– విజయగిరి రాంబాబుకు 'హానర్' పురస్కారం...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 08( మన వార్త ప్రతినిధి):**ఫోటోగ్రఫీ రంగంలో తనదైన ముద్ర వేస్తూ, అద్భుతమైన ప్రతిభను కనబరుస్తున్న కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గశీ, జమ్మికుంటకు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ విజయగిరి రాంబాబు మరో ప్రతిష్టాత్మక మైలురాయిని అధిగమించారు.సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ ఆధ్వర్యంలో, ఆదివారం రోజున హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు గౌరవప్రదమైన 'హానర్' ధ్రువీకరణ పత్రాన్ని ప్రదానం చేశారు.ఫోటోగ్రఫీలోని వివిధ విభాగాల్లో రాంబాబు కనబరుస్తున్న సృజనాత్మకతను, సాంకేతిక నైపుణ్యాన్ని గుర్తించిన అకాడమీ ఈ పురస్కారానికి ఆయనను ఎంపిక చేసింది. ఈ వేడుకలో ప్రముఖ సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, జేఎన్‌యూ హెచ్ఓడీ ఏ.ఆర్. కమల్ రాయ్, ఎం.సి. శేఖర్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీ జాతీయ అధ్యక్షుడు జి.ఆర్. సత్యనారాయణ, ఏ.కే. అగర్వాల్ తదితరులు పాల్గొని రాంబాబును ఘనంగా సత్కరించారు.– అవార్డుల పరంపర.రాంబాబు గతంలోనూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు ప్రస్తుత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నిర్వహించిన పలు రాష్ట్ర స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో పాల్గొని తన ప్రతిభతో అనేక అవార్డులను సొంతం చేసుకున్నారు. తాజా అంతర్జాతీయ స్థాయి గుర్తింపుతో ఆయన కీర్తి కిరీటంలో మరో విదేశీ గౌరవం చేరినట్లయింది. ఈ సందర్భంగా జమ్మికుంట ప్రాంతానికి చెందిన పలువురు ఫోటోగ్రాఫర్లు, మిత్రులు మరియు ప్రముఖులు రాంబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన సాధించిన ఈ విజయం తోటి ఫోటోగ్రాఫర్లకు స్ఫూర్తిదాయకమని వారు కొనియాడారు.

## పోగొట్టుకున్న బ్యాగును అందజేసిన రిటైర్డ్ టీచర్..




**–రిటైర్డ్ టీచర్ నిజాయితీ ని ప్రశంసించిన స్థానిక వాస్తవ్యులు...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 08( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణానికి చెందిన రిటైర్డ్ టీచర్ పుల్లూరి చంద్రశేఖర్ కు ఇటీవల జరిగిన మేడారం మహా జాతరలో దొరికిన దంపతుల బ్యాగు ను వారి కి అందజేయడం జరిగింది. దొరికిన బ్యాగులో అడ్రస్సు (చిరునామా) చీటీలు ఉండడంతో సదరు బ్యాగు కమలాపూర్ మండలం అంబాల గ్రామానికీ చెందిన వేముల సురేష్ సహస్ర దంపతులకు సంబంధించిన బ్యాగు తొక్కిసలాటలో పోయింది. ఆ బ్యాగులో వివరాలు ఉండడంతో వారికి అందజేశారు. మర్రిపల్లి గూడెం పుల్లూరి చంద్రశేకర్ (రిటైర్డ్ టీచర్)కు దొరకగా అందుకోవున్న వివరాల ఆధారంగా వారికి అందజేశారు.పోయినా బ్యాగు దొరకడంతో సురేష్ దంపతులు విశ్రాంత ఉపాధ్యాయుడైన చంద్రశేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు. జమ్మికుంటలో మాట్లాడుతూ మహా సముద్రంగా, చరిత్రను మిన్నంటిన మేడారం మహా జాతరలో దొరికిన బ్యాగును సదరు దంపతులకు అందజేశాను అని తెలిపారు.మేడారంలో దొరికిన బ్యాగు ను కమలాపూర్ మండలం లోని అంబాల వాస్తవ్యులు సురేష్ సహస్ర దంపతుల కు అందజేసి ఆదర్శంగా నిలిచారు. ఈ విషయం హుజురాబాద్ నియోజకవర్గం లో మరియు ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలలో చర్చనీయాంశంగా మారింది.పలువురు మేధావి వర్గాలు, సామాజిక కార్యకర్తలు, మహిళా సంఘాలు, యువతీ, యువకులు, గ్రాడ్యుయేట్స్ తదితరులు ఆ రిటైర్డ్ టీచర్ యొక్క నిజాయితీని ప్రశంసించారు.

## ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపు



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 08** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట , ఆలేరు పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని 4 , 6 , 8వ వార్డుల్లో, అలాగే ఆలేరు పట్టణంలోని గౌడ సంఘ భవనం , బస్ స్టాండ్ పరిసరాల్లో , రైల్వే గేటు చౌరస్తా వద్ద భారీ జనసంద్రం మధ్య కార్నర్ మీటింగ్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు, యాదగిరిగుట్ట పట్టణాల్లోని మున్సిపల్ వార్డుల సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రహదారులు , తాగునీరు , పారిశుధ్యం , మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలలోకి వెళ్తే ప్రతి ఒక్కరూ ప్రజా పాలన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వల్ల సంతోషంగా ఉన్నారని అందుకే మరోసారి ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారన్నారు. ఇప్పటికే యాదిగిరిగుట్టలో ఒక వార్డు కౌన్సిలర్ ని ఏకగ్రీవం చేసుకోవడం జరిగిందని , ఆ ఒక్క సీటే కాకుండా అన్ని సీట్లకు సంబంధించిన బి ఆర్ ఎస్ అభ్యర్థులు మాతో టచ్ లో ఉన్నారని బీర్ల అయిలయ్య తెలిపారు. ప్రజలల్లో ప్రభుత్వానికి , మాకు వచ్చే ఆదరణ చూసి ఓర్వలేక అనేక రకాల ఆరోపణలు చేస్తున్నారని..గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఇప్పుడు ముసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. మహేందర్ రెడ్డి దొర అహంకారంతో మాట్లాడుతున్నారని మీకు పుట్టగతులు లేవని అన్నారు. మీకు ప్రజల్లో ఆదరణ ఉంటే ఎమ్మెల్యేలు , ఎంపీలు ఎమ్మెల్సీలు , స్థానిక సంస్థల , ఎన్నికలలో , ఎందుకు ఓడిపోయారని ప్రశ్నించారు, బీసీ , ఎస్సీ , ఎస్టీ మైనార్టీలు రాబోయే రోజులలో మీకు గోరికట్టబోతున్నారని అన్నారు. ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా మా కొడుకు ఐలయ్య మీతోనే మేము అని ఆశీర్వాదం ఇస్తున్నారన్నారు. మీరు బిజెపి తో చీకటి ఒప్పందాలు చేసు కుంటున్నారని , మేము సేవలు చేసి ప్రజాపాలన అందిస్తూ ప్రజలను ఓట్లను అడుగుతున్నామన్నారు. గతంలో మేము ప్రజా ఆశీర్వాదంతో గెలిచిన ఎక్స్ అఫీషియో ఓట్లతో చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకోని ప్రజాస్వామ్యాన్ని కూని చేసారని ఆరోపించారు. మరోసారి బీసీ బిడ్డనైన నాపై అనేకమైన ఆరోపణలు చేస్తే ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి..



**-17 వ వార్డ్ అభ్యర్థి సుంకరి రమేష్...**
**- 17 వ వార్డ్ ( అబ్జర్వర్ ) దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు...జమ్మికుంట, ఫిబ్రవరి 08( మన వార్త ప్రతినిధి):** 17వ వార్డులో గడపగడపకు గత 4 రోజులుగా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుంకరి రమేష్ కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్( అబ్జర్వర్ ) ఇంగిలే రామారావు మాట్లాడుతూ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం అస్తవ్యస్తమైందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలన దిశగా అడుగులు పడుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికి 200 ల యూనిట్ల ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 2 లక్షల రూపాయలు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాల్సిందిగా కోరడం జరిగింది. జమ్మికుంట మున్సిపాలిటీ కైవసం చేసుకుంటామన్నారు. ఉచిత సన్నబియ్యం పథకంతో దేశంలోనే ఆదర్శంగా నిలిచామన్నారు. రాబోయే మూడేళ్లలో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామన్నారు. అభివృద్ధి కావాలంటే 30 వార్డులలో నిలుచున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. స్థానికుడు ఉత్సాహవంతుడు,యువకుడు సుంకరి రమేష్ ను గెలిపించాలని కోరారు. 11వ తేదీన జరిగే ఎలక్షన్లలో సీరియల్ నెంబర్ 5 చేతి గుర్తుకు ఓటు వేయాలని మహిళలను,పెద్దలను వృద్ధులను, యువకులను అభ్యర్తిస్తూ ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. ఒక్క అవకాశం ఇవ్వండి మీ బిడ్డగా సేవ చేస్తా అంటూ సుంకరి రమేష్ 17వ వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది. 17వ వార్డులో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తానని అన్నారు. అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుంకరి రమేష్ దేవస్థానం ధర్మకర్తలు పరమేష్, కిరణ్, గోపాల్ రెడ్డి, మల్లేష్, కమలాపూర్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, మేకల సురేష్, ప్రణయ్ యూత్ కాంగ్రెస్ నాయకులు 17వ వార్డు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సచిన్ వాకర్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదానం శిబిరం



**జమ్మికుంట, ఫిబ్రవరి 08( మన వార్త ప్రతినిధి):**కందుగుల గ్రామంలో ఆదివారం సచిన్ వాకర్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా సచిన్ వాకర్స్ టీం ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. గ్రామం నుండి 70 యూనిట్ల రక్తాన్ని కరీంనగర్ సీవిల్ ఆసుపత్రికి అందించారు. ఈ కార్యక్రమంన్ని విజయవతం చేసిన ప్రతి బ్లడ్ డ్రోనర్ కి సచిన్ వాకర్స్ ధన్యవాదములు తెలిపారు.సచిన్ వాకర్స్ కి మీతోడు గా మేము నడుస్తము అంటూ మాతో ముందుకు వచ్చారు.ఈ లాంటి ప్రోత్సాహం ఉంటే ఇలాంటి కార్యక్రమం లు మరి ఎన్నో చేస్తూ మీ ముందుకు వస్తామని తెలిపారు.

## 6 వ వార్డును అభివృద్ధిగా తీర్చి దిద్దుతా..



**-6 వ వార్డు ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతున్న సుమేరా తన్వీర్...**
**జమ్మికుంట, ఫిబ్రవరి 08( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 6 వ వార్డు హౌసింగ్ బోర్డు లో సుమేరా తన్వీర్ గెలుపు ఖాయమని వార్డు ప్రజలు అభిప్రాయాలు వెలువడుతున్నాయి.6 వ వార్డు లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ బలపరచిన కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు సుమేరా తన్వీర్ తెలుపుతూ తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.వార్డులో ఆదివారం విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6వ వార్డును మున్సిపాలిటీలోనే నెంబర్ వన్ వార్డుగా తీర్చిదిద్దే అవకాశం వచ్చిందన్నారు. వార్డులోని డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు వంటి మౌలిక వసతులు కల్పిస్తానని చెప్పారు.వర్షాకాలం వచ్చిందంటే చాలు హౌసింగ్ బోర్డు ప్రజలకు కంటిమీద కునుకు వుండదని ఎప్పుడు వరద ఉధృతి మునక అవుతుందోనని భయపడే హౌసింగ్ బోర్డు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయినా వరద కాలువ శాశ్వత పరిష్కారం కోసం అత్యంత ఆధునిక రీతిలో పరిష్కారం చేస్తానని తెలిపారు.సింహం గుర్తు పై ఓటు వేసి కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిపిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చెప్పారు. ప్రజలు మద్దతు ఇచ్చి అధిక మెజార్టీతో నన్ను గెలిపించగలరని ఓటర్లను అభ్యర్థించారు.

## ఇస్రో సైంటిస్టుగా పూర్వ కరీంనగర్ జిల్లా యువకుడు!



**కరీంనగర్ ,ఫిబ్రవరి 08( మన వార్త ప్రతినిధి):**పూర్వ కరీంనగర్ జిల్లా ళిప్రస్తుతం జగిత్యాల జిల్లారి కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన ముమ్మాడి రాజసింహ ఇస్రో సైంటిస్ట్ గా ఎంపికయ్యారు. గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు రాజశేఖర్, ఉమారాణిల కుమారుడు రాజసింహ జగిత్యాలలో 10 వ తరగతి, వరంగల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. తరవాత జేఈఈ అడ్వాన్స్ ద్వారా కేరళ తిరువనంతపురంలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఏరో స్పేస్ ఇంజినీరింగ్ సీటు సాధించారు. రాజసింహ బీటెక్ చివరి సంవత్సరం చదువుతుండగానే క్యాంపస్ రిక్రూట్మెంట్లో ఇస్రో సైంటిస్టుగా ఎంపికయ్యారు. దీంతో అన్ని వర్గాల నుంచి రాజసింహకు అభినందనల వెల్లువ కొనసాగుతోంది!

## 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మొలుగూరి సదయ్య ఇంటింటి ప్రచారం..



**జమ్మికుంట, ఫిబ్రవరి 08( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల్లో 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరచిన కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో నిలిచిన విద్యావంతుడు, న్యాయవాది, సామాజిక వేత్త సీనియర్ నాయకుడు మొలుగూరి సదయ్య (వకిల్) గెలుపే ధ్యేయంగా వార్డులో విస్తృత ప్రచారం చేస్తూ గెలుపు దిశగా దుకుపోతున్నారు.అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని, గత రెండేళ్ల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ, అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు ఉండాలని కోరారు.అధికారంలో లేని పార్టీలకు ఓటు వేస్తే ఓటు వృధా అవుతుందని, అభివృద్ధి కుంటు పడుతుందని అన్నారు.ప్రజా ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని, ప్రజా పాలనలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఏక కాలంలో రైతు రుణమాఫీ, ప్రతి పంటకు రైతు భరోసా, పంట బోనస్ లాంటి అనేక పథకాలను ప్రజలకు అందిస్తున్నా కాంగ్రెస్ పార్టీ వైపే ప్రజలు ఉన్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పథకాలతో పాటు 8వ వార్డుకు సంబంధించిన సమస్యలు పరిష్కరిస్తూ ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతా అని చెప్పారు.ప్రజలు ఆశీర్వదించి చెయ్యి గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ ప్రచారంలో పార్టి నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## 1 వ వార్డు దర్గా వందన నరేందర్ ను భారీ మెజారితో గెలిపించండి



**మొయినాబాద్ ఫిబ్రవరి 08:మన వార్త ప్రతినిధి** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని 1 వ వార్డు లో ఆదివారం ఉదయం రాజ్యసభ సభ్యులు డా. కే లక్ష్మణ్ పర్యటించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతు దర్గా వందన నరేందర్ ను భారీ మెజారితో తో గెలిపించాలి అని ప్రజలకు పిలుపునించారు. అనంతరం దర్గా వందన మాట్లాడుతూ నాకు ప్రజా సేవ చేసే అవకాశం కల్పించాలి అని నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజలకు అందుబాటులో ఉండి అండగా ఉంటానని అన్నారు. వార్డుని అభివృద్ధి చేస్తానని మీరు నన్ను ఆశీర్వదించి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొనగంటి శారదా-మల్లయ్య విస్తృత ప్రచారం..




**జమ్మికుంట, ఫిబ్రవరి 08( మన వార్త ప్రతినిధి)** జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల్లో 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరచిన కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో నిలిచిన పొనగంటి శారద మల్లయ్య గెలుపే ధ్యేయంగా వార్డులో విస్తృత ప్రచారం చేశారు.అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని, గత రెండేళ్ల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ, అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు ఉండాలని కోరారు.అధికారంలో లేని పార్టీలకు ఓటు వేస్తే ఓటు వృధా అవుతుందని, అభివృద్ధి కుంటు పడుతుందని అన్నారు.ప్రజా ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని, ప్రజా పాలనలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఏక కాలంలో రైతు రుణమాఫీ, ప్రతి పంటకు రైతు భరోసా, పంట బోనస్ లాంటి అనేక పథకాలను ప్రజలకు అందిస్తున్నా కాంగ్రెస్ పార్టీ వైపే ప్రజలు ఉన్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పథకాలతో పాటు 22వ వార్డుకు సంబంధించిన సమస్యలు పరిష్కరిస్తూ ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతా అని చెప్పారు. చెయ్యి గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ ప్రచారంలో పార్టి నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గెలుపు దిశగా ముందడుగు..




**జమ్మికుంట, ఫిబ్రవరి 08( మన వార్త ప్రతినిధి):**అమ్మికుంట మున్సిపాలిటీలోని 7వ వార్డులో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి 7వ వార్డు కౌన్సిలర్ గా యేబూసి ఆర్యన్ కౌశిక్ గెలుపు దిశగా దూసుకెళుతున్నాడు. కౌశిక్ జమ్మికుంట పట్టణము మరియు పరిసర ప్రాంత ప్రజలకు సుపరిచితుడు. వార్డు ప్రజలకు అనేక సేవలు చేసి నిరుపేద ప్రజలకు అండగా నిలిచారు. చిన్న పెద్ద తేడా లేకుండా నిత్యం, అన్న ,తమ్మి ,అవ్వ, అక్క, చెల్లె అని అప్యాయతగా పలకరించి ఆదరిస్తాడు. అందరితో మమేకమై కలసి మెలిసి ఉంటాడని అందరి అభిప్రాయం.తండ్రి రామస్వామి వారసునిగా వార్డు ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. మున్సిపల్ ఎన్నికల్లో 7వ వార్డు బీ ఆర్ ఎస్ అభ్యర్థిగా నిలబడడం మా అదృష్టం అని ప్రజలు ఆశీర్వదిస్తున్నారు.కౌశిక్ మా నాయకుడు మేము గెలిపించుకుంటాం ఆయన వెంటే మేముంటాం అని యువకులు జై కౌశిక్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలతో జై కొట్టుకుంటూ వార్డులో ప్రచారం చేస్తున్నారు. మహిళలు ఆయనను ఆదరించి ఆశీర్వదిస్తున్నారు. గెలుపు దిశగా కౌశిక్ ప్రచారంలో ముందుకు దూసుకు వెళుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కసారి నన్ను ఆశీర్వదించండి నిరంతరం మీ సేవకుడిగా ఉంటా వార్డు అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా అని చెప్పారు. వార్డులో సీసీ రోడ్లు మురికి కాలువలు విద్యుత్ సౌకర్యము, విద్యుత్ దీపాలు, అర్హులైన వృద్ధులకు వికలాంగులకు ఒంటరి మహిళలకు పింఛన్ సౌకర్యము అలాగే ఇండ్లు లేని నిరుపేదలకు పక్కా గృహాలు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దివించి ఒక్కసారి అవకాశం ఇచ్చి కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో వార్డు లోని ప్రజలు యువకులు మహిళలు బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయన వెంట ప్రచారంలో పాల్గొన్నారు.

## వేరు శనగ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషణ



**డెస్క్,** రోజువారీ ఆహారంలో వేరు శనగ ప్రాధాన్యం వేరు శనగ (పల్లీలు) తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా వినియోగించే పోషకాహారం. ఉడికించి తినడం, వేయించి తినడం, చట్నీలు, కూరలు, పప్పుల్లో కలపడం ఇలా ఎన్నో రూపాల్లో వేరు శనగ మన ఆహారంలో భాగమై ఉంది. తక్కువ ధరకు సులభంగా లభించడం, ఎక్కువసేపు తృప్తి ఇవ్వడం వల్ల పేదల నుంచి ధనికుల వరకు అందరికీ ఇది ఇష్టమైన ఆహారమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ప్రోటీన్, మంచి కొవ్వులతో శరీరానికి బలం వేరు శనగలో అధిక ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇవి కండరాల బలాన్ని పెంచడంలో, శరీర శక్తిని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొంటున్నారు. శారీరక శ్రమ చేసే వారికి, క్రీడాకారులకు వేరు శనగ మంచి శక్తివంతమైన ఆహారంగా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. అలాగే పిల్లల ఎదుగుదలకు కూడా ఇది ఉపకరిస్తుందని నిపుణుల అభిప్రాయం.- గుండె ఆరోగ్యం, షుగర్ నియంత్రణకు తోడ్పాటు వేరు శనగలో ఉండే మంచి కొవ్వులు గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో సహాయపడతాయని వైద్యులు చెబుతున్నారు. కొలెస్ట్రాల్ స్థాయిలను సమతుల్యంలో ఉంచడంలో ఇవి ఉపకరిస్తాయని పేర్కొంటున్నారు. అలాగే ఫైబర్ ఉండటంతో రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగకుండా నియంత్రించడంలో వేరు శనగ సహాయపడుతుందని, షుగర్ ఉన్నవారు కూడా పరిమితంగా తీసుకోవచ్చని సూచిస్తున్నారు. ఎలా తీసుకుంటే మేలు? జాగ్రత్తలు ఏమిటి? వేరు శనగను ఉడికించి లేదా పొడి వేయించి తినడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అధికంగా నూనెలో వేయించిన పల్లీలు, ఉప్పు ఎక్కువగా వేసిన ప్యాకెట్ పదార్థాలు ఆరోగ్యానికి హానికరమని హెచ్చరిస్తున్నారు. రోజుకు ఒక చిన్న ముష్టి (పరిమిత మోతాదు) సరిపోతుందని, అతిగా తీసుకుంటే కేలరీలు ఎక్కువయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. సమతుల్య ఆహారంలో భాగంగా వేరు శనగను చేర్చుకుంటే తక్కువ ఖర్చుతోనే శరీరానికి శక్తి, ఆరోగ్యం రెండూ లభిస్తాయని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## అమెరికా ట్రేడ్ డీల్ ఎఫెక్ట్ తగ్గనున్న హార్లే డేవిడ్సన్ బైకుల ధరలు!



**న్యూఢిల్లీ** భారత్ – అమెరికా మధ్య కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందం ప్రభావంతో అమెరికా నుంచి దిగుమతయ్యే మోటారు సైకిళ్లపై భారత్ భారీగా సుంకాలను తగ్గించింది. 800 సీసీ నుంచి 1600 సీసీ ఇంజిన్ సామర్థ్యం కలిగిన బైక్‌లపై ఇకపై దిగుమతి సుంకాలు ఉండబోవని అధికార వర్గాలు వెల్లడించాయి. దీంతో అమెరికా ప్రీమియం బైక్ తయారీ సంస్థ హార్లే డేవిడ్‌సన్‌కు ఇది పెద్ద ఊరటగా మారనుంది. ఈ నిర్ణయం అమల్లోకి వస్తే భారత మార్కెట్‌లో హార్లే డేవిడ్‌సన్ బైకుల ధరలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. ఇదివరకే హార్లే డేవిడ్‌సన్ బైకులపై ప్రభుత్వం కొంత మేర సుంకాల తగ్గింపునిచ్చింది. గతేడాది వరకు 1600 సీసీ వరకు ఇంజిన్ సామర్థ్యం కలిగిన బైక్‌లపై 50 శాతంగా ఉన్న దిగుమతి సుంకాన్ని 40 శాతానికి తగ్గించగా, 1600 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం ఉన్న వాహనాలపై 50 శాతం సుంకాన్ని 30 శాతానికి కుదించింది. తాజాగా కుదిరిన మధ్యంతర ట్రేడ్ డీల్‌తో ఈ తగ్గింపులు మరింత ముందడుగు వేయనున్నాయి. మార్చిలో ఈ ఒప్పందంపై అధికారికంగా సంతకాలు జరగనుండగా, అమలులోకి వచ్చిన వెంటనే కొత్త సుంకాల విధానం వర్తించనుంది. ఈ ఒప్పందం ఆటోమొబైల్ రంగంపై విస్తృత ప్రభావంచూపనుంది. అమెరికా నుంచి దిగుమతయ్యే కార్లపై కూడా భారత్ సుంకాలను తగ్గించినట్లు సమాచారం. 3000 సీసీ ఇంజిన్ సామర్థ్యం కలిగిన పెట్రోల్, డీజిల్ కార్లపై వచ్చే 10 సంవత్సరాల పాటు 30 శాతం చొప్పున సుంకం విధించనున్నారు. అయితే ఎలక్ట్రిక్ కార్లను ఈ ఒప్పందం నుంచి మినహాయించడంతో టెస్లాకు ఈసారి పెద్దగా ఊరట దక్కలేదని విశ్లేషకులు అంటున్నారు. టెస్లా మోడల్ వైపై టారిఫ్‌లు యథాతథంగా కొనసాగనున్నాయి. దీనివల్ల దేశీయ ఆటోమొబైల్ తయారీ సంస్థలైన టాటా, మహీంద్రా వంటి కంపెనీలకు మాత్రం కొంత ఊరట లభించే అవకాశముందని నిపుణులు భావిస్తున్నారు.

## యూపీఐ కొత్త రూల్స్ ఈ నెల నుంచే అమలు 10 సెకండ్లలోనే పేమెంట్




**న్యూఢిల్లీ** యూపీఐ సేవలను మరింత వేగవంతం, సురక్షితం, పారదర్శకంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ నెల నుంచి పలు కీలక మార్పులను అమల్లోకి తెచ్చింది. ఇప్పటికే కొన్ని సౌకర్యాలు అందుబాటులోకి రాగా, మరికొన్ని దశలవారీగా అమలుకానున్నాయి. వీటి వల్ల లావాదేవీలు త్వరగా పూర్తవడమే కాకుండా, మోసాలకు చెక్ పడనుందని అధికారులు చెబుతున్నారు. కొత్త నిబంధనల ప్రకారం యూపీఐ ట్రాన్సాక్షన్‌కు సంబంధించిన ఏపీఐ ప్రతిస్పందన సమయాన్ని గణనీయంగా తగ్గించారు. ఇప్పటివరకు ఒక లావాదేవీ పూర్తవడానికి గరిష్ఠంగా 30 సెకండ్లు పడుతుండగా, ఇకపై అది 10 సెకండ్లలోనే పూర్తవ్వాలి. దీంతో పీక్ టైమ్‌లోనూ లాంగ్ వెయిటింగ్ సమస్య తరుగుతుందని, వినియోగదారులకు మెరుగైన అనుభవం కలుగుతుందని భావిస్తున్నారు. అలాగే పెద్ద మొత్తాల లావాదేవీలకు ముందు మరింత కఠినమైన వెరిఫికేషన్ విధానం అమలు చేయనున్నారు. పేమెంట్ చేసే ముందు యూజర్ స్పష్టంగా అంగీకారం తెలపాల్సి ఉంటుంది. ఇంకో ముఖ్యమైన మార్పు ఏమిటంటే.. చాలాకాలంగా వాడని యూపీఐ ఐడీలను తాత్కాలికంగా నిలిపివేయనున్నారు. మళ్లీ వాడాలంటే రీ–వెరిఫికేషన్ తప్పనిసరి. దీనివల్ల డార్మెంట్ అకౌంట్లను దుర్వినియోగం చేసే అవకాశాలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. ఆటో డెడక్షన్‌లు, సబ్‌స్క్రిప్షన్ పేమెంట్లపై కూడా యూజర్‌కు మరింత కంట్రోల్ కల్పించనున్నారు. పేమెంట్ ఫెయిల్ అయినప్పుడు డబ్బు అకౌంట్ నుంచి కట్ అయి, రీఫండ్ ఆలస్యంగా రావడం వినియోగదారులు ఎక్కువగా ఎదుర్కొనే సమస్య. ఇకపై ఈ సమస్యకు వేగంగా పరిష్కారం ఇవ్వాలని బ్యాంకులు, యూపీఐ యాప్స్‌కు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. మూడు నాలుగు రోజులు కాదు.. గంటల్లోనే రీఫండ్ లేదా ఫిర్యాదు పరిష్కారం జరిగేలా వ్యవస్థను మెరుగుపరచనున్నారు. అలాగే అనవసరంగా డబ్బు అడిగే యూపీఐ రిక్వెస్టులపై కూడా నియంత్రణలు పెంచనున్నారు. రిక్వెస్ట్‌ల సంఖ్యపై పరిమితులు విధించి, వినియోగదారులను స్పామ్, మోసాల నుంచి రక్షించడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకున్నారు.

## భారత ఆర్థిక వ్యవస్థలో వచ్చే వారం చాలా కీలకం ఎందుకంటే..




**న్యూఢిల్లీ** ఫిబ్రవరి రెండో వారం భారత ఆర్థిక రంగానికి అత్యంత కీలకంగా మారనుంది. దశాబ్ద కాలంగా అమల్లో ఉన్న వినియోగదారుల ధరల సూచిక లెక్కింపు విధానంలో మార్పులు, కార్పొరేట్ ఫలితాల సీజన్ ముగింపు, కొత్త ఐపీఓల రాకతో దేశీయ స్టాక్ మార్కెట్లు కదలాడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ పరిణామాలు ద్రవ్యోల్బణ గణాంకాలు, వడ్డీ రేట్ల నిర్ణయాలు, మార్కెట్ దిశపై ప్రత్యక్ష ప్రభావం చూపనున్నాయి. వచ్చే వారం నుంచి వినియోగదారుల ధరల సూచికకు కొత్త ఆధార సంవత్సరం అమల్లోకి రానుంది. ఇప్పటివరకు 2012 ఆధారంగా లెక్కిస్తున్న సూచికను 2024కి మార్చుతున్నారు. గత దశాబ్దంలో ప్రజల వినియోగ అలవాట్లు గణనీయంగా మారిన నేపథ్యంలో ఈ అప్‌డేట్ తీసుకొచ్చారు. కొత్త సిరీస్‌లో ఆహార పదార్థాల వాటాను కొంత తగ్గించి, గృహ నిర్మాణం, సేవల రంగాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వనున్నారు. దీని వల్ల ద్రవ్యోల్బణాన్ని మరింత వాస్తవికంగా ప్రతిబింబించే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఈ మార్పులు ఆర్బీఐ వడ్డీ రేట్ల నిర్ణయాలపై కూడా ప్రభావం చూపే సూచనలు ఉన్నాయి. అక్టోబర్ నుంచి డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించిన కార్పొరేట్ ఫలితాల సీజన్ కూడా ఈ వారంతో ముగియనుంది. ముఖ్యంగా సిమెంట్, మౌలిక వసతుల రంగాల్లో డిమాండ్ పెరగడంతో పలు కంపెనీలు డబుల్ డిజిట్ వృద్ధిని నమోదు చేసినట్లు తాజా ఫలితాలు చెబుతున్నాయి. ప్రధాన కంపెనీల ఫలితాలు మార్కెట్ అంచనాలకు దగ్గరగా ఉండటంతో సెన్సెక్స్, నిఫ్టీ సూచీల్లో పెద్ద ఒడిదుడుకులు లేకుండా స్థిరత్వం కనిపిస్తోంది. అయితే కొన్ని రంగాల్లో లాభాల మార్పులు మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రాథమిక మార్కెట్‌లో కూడా సందడి కనిపించనుంది. ఈ వారం రెండు కొత్త ఐపీఓలు మార్కెట్‌లోకి రానున్నాయి. ఇటీవలి కాలంలో ఐపీఓలకు మంచి స్పందన లభిస్తున్న నేపథ్యంలో, పెట్టుబడిదారుల ఆసక్తి మరింత పెరిగే అవకాశం ఉంది. దీని వల్ల మార్కెట్లో లిక్విడిటీ మెరుగుపడుతుందని అంచనా వేస్తున్నారు. విదేశీ పెట్టుబడుల ప్రవాహం కూడా కీలకంగా మారనుంది. భారత్□అమెరికా వాణిజ్య ఒప్పందాల అనంతరం విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు మళ్లీ భారత మార్కెట్ల వైపు మొగ్గు చూపుతున్నారని గణాంకాలు సూచిస్తున్నాయి. ఫిబ్రవరి తొలి వారంలోనే వేల కోట్ల రూపాయల పెట్టుబడులు దేశీయ మార్కెట్లోకి రావడం పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచింది. ఈ సానుకూల ప్రవాహం కొనసాగితే మార్కెట్లకు మరింత బలం చేకూరే అవకాశం ఉంది. మొత్తానికి కొత్త ధరల సూచిక అమలు, కార్పొరేట్ ఫలితాల ముగింపు, ఐపీఓల రాక, విదేశీ పెట్టుబడుల ప్రవాహం వంటి అంశాలు కలిసి వచ్చే వారం భారత ఆర్థిక వ్యవస్థకు కీలకంగా మారనున్నాయి. ఇవి ద్రవ్యోల్బణ దిశను, మార్కెట్ ట్రెండ్‌ను నిర్ణయించే అంశాలుగా నిలవనున్నాయి.

## బంగారం ధరల్లో సడెన్ ట్విస్ట్ రాత్రికి రాత్రే పెరిగిన రేట్లు!





**హైదరాబాద్** గత రెండు రోజులుగా వరుసగా తగ్గిన బంగారం ధరలు ఒక్కసారిగా మలుపు తిరిగాయి. దేశీయ మార్కెట్లో రాత్రికి రాత్రే బంగారం, వెండి ధరలు పెరిగి పసిడి ప్రియులకు షాక్ ఇచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్లలో చోటుచేసుకున్న మార్పులు దేశీయ ధరలపై నేరుగా ప్రభావం చూపడంతో ఈ పెరుగుదల కనిపిస్తున్నట్లు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. పెళ్లిళ్ల సీజన్ సమీపిస్తుండటం, మహాశివరాత్రి, ఉగాది, శ్రీరామనవమి వంటి పండగలు దగ్గర పడటంతో బంగారానికి డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉంది. ధరలు తగ్గిన సమయంలో కొనుగోలు చేయాలని భావించిన వినియోగదారులకు తాజా రేట్ల పెరుగుదల ఊహించని దెబ్బగా మారింది. అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, డాలర్ మారకం విలువలో మార్పులు, యుద్ధ భయాలు వంటి అంశాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి. ఈ అనిశ్చిత పరిస్థితుల్లో పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షిత పెట్టుబడిగా భావించి కొనుగోళ్లు పెంచడంతో ధరలు ఎగబాకుతున్నాయని నిపుణులు వివరిస్తున్నారు. దేశీయ మార్కెట్లో తాజా ధరలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 22 క్యారెట్ల బంగారం తులానికి సుమారు రూ. 1,43,550 వద్ద ట్రేడవుతోంది. అలాగే 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం 10 గ్రాములకు సుమారు రూ. 1,56,600గా నమోదైంది. వెండి ధర కిలోకు సుమారు రూ. 2,85,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు సుమారు 98 డాలర్లు పెరిగి 4,966 డాలర్లకు చేరింది. వెండి ధర కూడా స్వల్పంగా పెరిగి ఔన్సుకు సుమారు 77.80 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఈ ట్రెండ్ కొనసాగితే రాబోయే రోజుల్లో దేశీయ మార్కెట్లోనూ బంగారం, వెండి ధరల్లో మరింత ఒడిదుడుకులు కనిపించే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా

## పూజా హెగ్డేకే సవాల్ విసిరిన బుడతడు..



**చెన్నై** సోషల్ మీడియాలో ఎప్పుడు ఏ వీడియో ట్రెండ్ అవుతుందో చెప్పడం కష్టమే. అలాంటి కోవలోకి తాజాగా మరో సరదా వీడియో చేరింది. బుట్టబొమ్మ పూజా హెగ్డే నటించిన 'కూలీ' సినిమాలోని హిట్ సాంగ్ 'మౌనికా'కు ఓ చిన్నారి వేసిన స్టెప్పులు ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. పూజా హెగ్డేకు ఏమాత్రం తగ్గకుండా స్టేజ్‌పై దూకుడుగా డ్యాన్స్ చేస్తూ ఆ బుడతడు చూపించిన ఎనర్జీ చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఇటీవల తమిళనాడులో జరిగిన ఓ ఈవెంట్‌కు పూజా హెగ్డే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అభిమానుల కోరిక మేరకు పూజా 'మౌనికా' పాటకు వేదికపై డ్యాన్స్ చేయడం మొదలుపెట్టారు. అదే సమయంలో స్టేజ్‌పైకి వచ్చిన ఓ చిన్నారి పూజాతో పాటు స్టెప్పులు వేయడం ప్రారంభించాడు. మొదట సరదాగా మొదలైన ఆ డ్యాన్స్ క్రమంగా ప్రేక్షకులను అలరించే స్థాయికి చేరింది. చిన్న వయసులోనే అదిరిపోయే టైమింగ్, ఎక్స్‌ప్రెషన్స్‌తో ఆ బుడతడు వేసిన స్టెప్పులు అక్కడున్నవారిని ఆశ్చర్యపరిచాయి. పూజా హెగ్డే కూడా ఆ పిల్లాడి డ్యాన్స్‌ను చూసి చిరునవ్వుతో ప్రోత్సహిస్తూ ఎంకరేజ్ చేయడం వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. ఇద్దరూ కలిసి డ్యాన్స్ చేస్తున్న ఆ క్షణాలు అభిమానులకు ప్రత్యేకంగా నచ్చాయి. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో "బుడతడు పూజాకే సవాల్ విసిరాడు", "ఫ్యూచర్ డ్యాన్స్ స్టార్ ఇదే" అంటూ నెటిజన్లు సరదా కామెంట్లతో ముంచెత్తుతున్నారు. ఇప్పటికే 'మౌనికా' పాటకు సోషల్ మీడియాలో రీల్స్, డ్యాన్స్ ఛాలెంజ్‌లు ట్రెండ్ అవుతుండగా.. ఈ చిన్నారి వీడియో ఆ ట్రెండ్‌కు మరింత ఊపు ఇచ్చింది. సెలబ్రిటీలు చేసే డ్యాన్స్‌లకే కాదు.. ఇలా సాధారణ పిల్లలు చేసే పర్ఫార్మెన్స్‌లు కూడా జనాలకు ఎంతగా నచ్చుతాయో ఈ వీడియో మరోసారి నిరూపించింది

## క్రేజీ రామ్-కామ్ 'విత్ లవ్' మూవీపై అనిల్ రావిపూడి ప్రశంసల జల్లు!!





**హైదరాబాద్** టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ దర్శకుడు అనిల్ రావిపూడి తాజాగా విడుదలైన తమిళ ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'విత్ లవ్'పై ప్రశంసల వర్షం కురిపించారు. ఫిబ్రవరి 6, 2026న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రాన్ని చూసిన అనంతరం సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకుంటూ మూవీ యూనిట్‌ను అభినందించారు. ఇటీవల కాలంలో వచ్చిన ఆహ్లాదకరమైన, చక్కని రొమాంటిక్ కామెడీల్లో 'విత్ లవ్' ఒకటి అని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకంగా తెలుగు వెర్షన్‌లోని డైలాగులు చాలా సందర్భోచితంగా, నీట్‌గా ఉన్నాయని అనిల్ రావిపూడి కొనియాడారు. టూరిస్ట్ ఫ్యామిలీ ఫేమ్ దర్శకుడు మదన్ ఈ కథను ఎంతో సెన్సిటివ్‌గా తెరకెక్కించారని, డెబ్యూ డైరెక్టర్ అయినప్పటికీ అతని పనితీరు ప్రశంసనీయం అని అన్నారు. హీరో అభిషన్ జీవింత్, హీరోయిన్ అనస్వర రాజన్ తమ పాత్రల్లో ఒదిగిపోయి సహజంగా నటించారని పేర్కొంటూ వారి పెర్ఫార్మెన్స్ సినిమాకు పెద్ద ప్లస్ అయ్యిందని చెప్పారు. ఇక సంగీత దర్శకుడు షాన్ రోల్డన్ అందించిన మ్యూజిక్ కథకు మంచి ఎమోషన్‌ను జోడించిందని, నేపథ్య సంగీతం కూడా కొన్ని సన్నివేశాలను మరింత ఎలివేట్ చేసిందని ప్రశంసించారు. ప్రేమించిన వ్యక్తులకు గతంలో తమ భావాలను చెప్పలేకపోయిన ఇద్దరు వ్యక్తులు మళ్లీ కలిసినప్పుడు వారి జీవితాల్లో చోటు చేసుకునే సంఘటనల చుట్టూ ఈ సినిమా కథ నడుస్తుందని, సింపుల్‌గా చెప్పాలంటే ఇది హార్ట్ టచ్ చేసే లవ్ స్టోరీ అని అనిల్ రావిపూడి అభిప్రాయపడ్డారు. ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చిన రానా దగ్గుబాటి, సురేష్ ప్రొడక్షన్స్, ఏషియన్ సినిమాస్‌తో పాటు నిర్మాత సౌందర్య రజనీకాంత్ బృందానికి కూడా అనిల్ రావిపూడి ప్రత్యేక అభినందనలు తెలిపారు. చిన్న కథతో పెద్ద భావోద్వేగాన్ని పండించిన ఈ సినిమా తెలుగులోనూ మంచి స్పందన తెచ్చుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## టీమిండియాకు బిగ్ షాక్ మ్యాచ్ మధ్యలోనే అస్వస్థతకు గురైన స్టార్ ఓపెనర్!




**హైదరాబాద్** టీ20 ప్రపంచకప్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత జట్టును అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. ఇప్పటికే స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా వైరల్ ఫీవర్ కారణంగా అమెరికాతో జరిగిన తొలి మ్యాచ్‌కు దూరమవ్వగా, ఇప్పుడు యువ ఓపెనర్ అభిషేక్ శర్మ కూడా అనారోగ్యంతో జట్టుకు అందుబాటులో లేకపోయాడు. అమెరికాతో జరిగిన మ్యాచ్ సందర్భంగా అభిషేక్ కడుపు నొప్పితో బాధపడుతూ మ్యాచ్ మధ్యలోనే మైదానం వీడాల్సి రావడం అభిమానులను ఆందోళనకు గురిచేసింది. అతని స్థానంలో సంజూ శాంసన్ ఫీల్డింగ్‌కు దిగాడు. జట్టు వైద్య బృందం తెలిపిన వివరాల ప్రకారం అభిషేక్ పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, పూర్తిగా కోలుకుంటున్నాడని సమాచారం. పేసర్ మహ్మద్ సిరాజ్ కూడా స్పందిస్తూ, ఈ నెల 12న నమీబియాతో జరిగే కీలక మ్యాచ్ నాటికి అభిషేక్ అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశాడు. అయితే వరుసగా ఆటగాళ్లు అనారోగ్యం, గాయాల బారిన పడటం జట్టు కాంబినేషన్‌పై ప్రభావం చూపుతోంది. ఈ వరల్డ్ కప్‌లో అభిషేక్ శర్మకు ఆరంభం నిరాశాజనకంగా మారింది. అమెరికాతో జరిగిన తన తొలి సీనియర్ ఐసీసీ మ్యాచ్‌లో ఒక్క బంతి ఎదుర్కొని డకౌట్‌గా వెనుదిరిగాడు. దీనికి తోడు అనారోగ్యం కూడా వెంటాడడంతో యువ ఓపెనర్‌పై ఒత్తిడి పెరిగింది. మరోవైపు హర్షిత్ రాణా మోకాలి గాయంతో టోర్నీకి దూరమవ్వగా, వాషింగ్టన్ సుందర్ ఫిట్‌నెస్‌పై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. కీలక ఆటగాళ్లు త్వరగా కోలుకుంటేనే భారత్ టైటిల్ రేసులో నిలబడగలదని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు

## అఫ్గాన్‌పై న్యూజిలాండ్ విజయం సీఫెర్ట్ ఫిఫ్టీతో కివీస్ దూకుడు!




**చెన్నై** టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా చెన్నై వేదికగా జరిగిన కీలక మ్యాచ్‌లో న్యూజిలాండ్ జట్టు అఫ్గానిస్థాన్‌పై ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. 183 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్ 17.5 ఓవర్లలోనే 5 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేధించింది. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన టిమ్ సీఫెర్ట్ 65 పరుగులతో జట్టును విజయపు దారిలో నడిపించాడు. అతడికి గ్లెన్ ఫిలిప్స్ 42, మార్క్ చాప్‌మన్ 28, డారిల్ మిచెల్ 25 నాటౌట్‌గా మంచి సహకారం అందించారు. అఫ్గానిస్థాన్ బౌలింగ్ విభాగంలో ముజీబ్ రెహమాన్ రెండు వికెట్లు పడగొట్టగా, ఒమర్జాయ్, రషీద్ ఖాన్, మహమ్మద్ నబీ ఒక్కో వికెట్ తీశారు. అయినప్పటికీ కీలక సమయంలో పరుగుల నియంత్రణలో విఫలమవడంతో అఫ్గాన్ బౌలర్లు కివీస్ దూకుడును అడ్డుకోలేకపోయారు. అంతకుముందు టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. గుల్బాదిన్ నబీ 63 పరుగులతో అర్ధశతకం సాధించి జట్టుకు పోటీదగ్గర స్కోర్ అందించాడు. సెదిఖుల్లా అటల్ 29, రెహమానుల్లా గుర్బాజ్ 27, దార్విష్ రసూలీ 20 పరుగులతో మద్దతిచ్చారు. మూడో వికెట్‌కు అటల్, గుల్బాదిన్ కలిసి 79 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడం కీలకంగా మారింది. చివర్లో ఒమర్జాయ్ 14 పరుగులు చేసి రనౌట్ కావడం అఫ్గాన్‌కు కొంత నష్టం చేసింది. న్యూజిలాండ్ బౌలర్లలో ఫెర్గూసన్ రెండు వికెట్లు తీయగా, హెన్రీ, డఫీ, రచిన్ రవీంద్ర తలో వికెట్ తీసి అఫ్గాన్ పరుగుల వేగాన్ని కట్టడి చేశారు. ఈ విజయంతో కివీస్ తమ గ్రూప్‌లో పాయింట్ల పట్టికలో బలమైన స్థానం సంపాదించుకుంది

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,** Email:Mana vaartha tg. Daily@gmail.com